జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :176 | పేజీలు 8 | వెల : 5 | మార్చి 12 బుధవారం 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్


| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజీ |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# జనాభా పెరుగుదల ప్రస్తుత ఆవశ్యకత

**సాధారణ కాన్పులు పెరగాల్సి ఉంది**
**సిజేరియన్లు తగ్గేలా చర్యలు తీసుకోవాలి**
**జనాభా పెరుగుదల అన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం**
**సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ**

**అమరావతి:** జనాభా తగ్గడం వల్ల ఎంపీ సీట్లు తగ్గుతాయనే భావన ఉంది. నేనలా ఆలోచించటం లేదు. మనకు దేశం ముఖ్యం.. తర్వాతే రాష్ట్రం. దక్షిణాది రాష్ట్రాలు మేల్కొనాల్సిన సమయం వచ్చింది. జనాభా పెరుగుదల గురించి ఆలోచించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఏపీ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 'పాపులేషన్ డైనమిక్ డెవలప్‌మెంట్' సదస్సు జరిగింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న సీఎం మాట్లాడుతూ... సాధారణ ప్రసవాలు పెరగాలి, సిజేరియన్లు తగ్గాలన్నారు. రెండు జీతాలు, ఒక్క సంతానం చాలని చాలా మంది అనుకుంటున్నారు. జనాభా పెరుగుదలపై నిశ్శబ్దం వీడాలి, చర్చ జరగాలన్నారు. ప్రభుత్వం కూడా జనాభా పెరుగుదలకు చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రసూతి సెలవులు ఎన్ని కాన్పులకైనా ఇస్తామని సీఎం ప్రకటించారు.
మన కుటుంబ వ్యవస్థ ప్రపంచంలోనే అద్భుతం. జనాభా పెంచాలనే ప్రతిపాదనతో ఇప్పుడు ముందుకెళ్తున్నాం. తెలుగువారు ప్రపంచంలో అన్ని చోట్లా కీలకంగా పనిచేస్తున్నారు. కీలక రంగాల్లో అగ్రగామిగా ఉన్నారు. జపాన్, జర్మనీ.. భారతీయుల కోసం ఎదురు చూస్తున్నాయి. ప్రపంచంలోని ప్రతి కంపెనీని భారతీయులే నడపాలని కోరుకుంటున్నా. తెలంగాణకు అధిక ఆదాయం రావటానికి అప్పట్లో తెదేపా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే కారణం అని పునరుద్ఘాటించారు. నిత్య విద్యార్థిని, నిరంతరం నేర్చుకోవటం నాకు ఇష్టం. నీటి లభ్యత , ఆహారం ఉత్పత్తి పెరగకుండా జనాభా పెరిగితే ఇబ్బందులు వస్తాయి. అందుకే జనాభా నిర్వహణ గురించి ఇప్పుడు చర్చ చేస్తున్నాం. అప్పట్లో జనాభా తగ్గుదల గురించి గట్టిగా పని చేశా. 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు జనాభా పెరుగుదల గురించి మాట్లాడాల్సి వచ్చింది.
రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చేలా అమరావతి నిర్మాణం చేపట్టామని అన్నారు. ప్రధానిమోదీ వికసిత్ భారత్, నేను విజన్ 2047 అంటున్నాం.



# సంక్షేమ పథకాలతో సొంత ప్రచారం

**బెల్టులు, స్కూలు బ్యాగులపైనా జగన్ బొమ్మలు**
**అసెంబ్లీలో లోకేశ్ వెల్లడి**



**అమరావతి:** సంక్షేమ పథకాలను మాజీ సీఎం జగన్ సొంత ప్రచారానికి వినియోగించుకున్నారని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా సభలో లోకేశ్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే పాఠ్య పుస్తకాలు, బెల్టులు, స్కూల్ బ్యాగులు.. ఇలా అన్నింటిపైనా జగన్ ఫొటోలు ప్రచురించారని మండిపడ్డారు. జగన్, వైకాపాపై లోకేశ్ వ్యాంగ్యాస్త్రాలు సంధించి.. సభలో నవ్వులు పూయించారు. గత ఐదేళ్లలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని మంత్రి లోకేశ్ తెలిపారు. రాష్ట్రంలో 100 మంది కంటే తక్కువగా ఉన్న పాఠశాలల సంఖ్య 550 కంటే ఎక్కువగా ఉందన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వం చేతకానితనం కారణంగా పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో పదో తరగతి ఉత్తీర్ణతలో రాష్ట్రం 2 నుంచి 14వ స్థానానికి పడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్రాపవుట్‌లపై దృష్టి సారించిందని లోకేశ్ చెప్పారు. గత ప్రభుత్వం 1000 పాఠశాలల్లో సీబీఎస్ఈ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఆడంబరంగా చెప్పింది. కానీ, అందుకు తగినట్లు పాఠశాలలు, ఉపాధ్యాయులను మాత్రం సిద్ధం చేయలేదు. సరైన కార్యాచరణ లేకుండా సీబీఎస్ఈ విధానాన్ని తీసుకురావడంతో అనుత్తీర్ణత శాతం పెరిగింది. అదే తీరుతో అనాలోచిత నిర్ణయంతో ఐబీ సిలబస్ ప్రవేశపెట్టారు. ఐబీ సిలబస్‌పై అధ్యయనం కోసమే రూ.5 కోట్లు ఖర్చు పెట్టారని లోకేశ్ పేర్కొన్నారు.

## రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు



2వ

**కేంద్రమంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు**
**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**

# మారిషస్ పర్యటనలో ప్రధాని మోడీ

**అత్యున్నత పురస్కారంతో సత్కారం**



**న్యూఢిల్లీ:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం దక్కింది. తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్'ను మోదీకి ఆ దేశ ప్రధాని నవీన్ రామ్‌గులాం ప్రకటించారు. ఈ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు. ప్రస్తుతం మారిషస్ పర్యటనలో ఉన్న మోదీ.. ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, ఆయన సతీమణి వీణా రామ్‌గులాంలకు 'ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ)' కార్డులు ప్రకటించారు. పర్యటనలో భాగంగా అక్కడున్న భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున మారిషస్‌కి వచ్చాను. అప్పటికీ హోలీకి పది రోజులే ఉంది.
ఈ సారి హోలీ రంగులను నాతో పాటు భారత్‌కు తీసుకెళ్తా. ఈ ప్రాంతానికి వస్తే నా సొంత ప్రదేశంలా అనుభూతి కలుగుతుంది. మనమంతా ఒకే కుటుంబం అంటూ ప్రసంగించారు. అనంతరం.. తనను అత్యుత్తమ పురస్కారంతో సత్కరించిన మారిషస్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.



2వ

**పసుపు రైతుల ఆందోళన కనిపించడం లేదా**
**ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ కవిత**

# నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాం: ఏలేటి



**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బిజెపి క్రియా శీల పాత్రపోషిస్తుందని బిజెపి స్పష్టం చేసింది. గవర్నర్ ప్రసంగంలో మంచిచెడులను విశ్లేషించి స్పందిస్తామని బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. గడిచిన డిసెంబర్‌లో మొదటి సారి గవర్నర్ ప్రసంగంలోని అంశాల ఆధారంగా సీఎం రేవంత్ రెడ్డి సంగతి తేలుస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద నెపం తెచ్చే ముందు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలపై మాట్లాడాలన్నారు. బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..అంతకు ముందు కాళేశ్వరం మీద అఖిల పక్షం టూర్ పెట్టారని.. ఇప్పుడు ప్రభుత్వానికి ధైర్యం ఉంటే రాష్ట్రంలో 12 వేలకు పైగా గ్రామాల్లో ప్రభుత్వ పనితనంపై అఖిల పక్షం టూర్ పెట్టాలని.. తాము వస్తామని అన్నారు. ఫామ్ హౌస్‌లో పడుకున్న వాళ్ళ గురించి తాము మాట్లాడమని పరోక్షంగా మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కరెంటు, నీళ్లు, విద్య, ఉద్యోగం, రైతాంగం, మహిళలు, నిరుద్యోగ యువత, సంక్షేమ పథకాలపై ప్రతి పక్ష పార్టీగా తామే మాట్లాడతామని అన్నారు. రాష్ట్రం విడిపోక ముందు రూ 800 కోట్లు ఉంటే 2014 తరువాత రూ. 5 వేల కోట్లకు కేటాయింపులు పెరిగాయన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి అయ్యాక ఎన్ని వేల కోట్లు అప్పులు చేసారో సభలోనే చర్చిద్దామని అన్నారు.



2వ

**అమెరికా స్టాక్ మార్కెట్లలో భారీ కుదుపు**
**దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరి**
**ఆర్థిక వ్యవస్థ పటిష్టంగానే ఉందని వైట్‌హౌజ్ ప్రకటన**

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

## అసెంబ్లీ ముందు ఆందోళనలు, ధర్నాలు నిషేధం

**హైదరాబాద్:** శాసనసభ సమావేశాలు జరిగినన్ని రోజులు అసెంబ్లీ ఆవరణలో ఎలాంటి ఆందోళనలు, నిరసనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో సభ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై పోలీసు, ఇంటెలిజెన్స్ అధికారులతో స్పీకర్ ప్రసాద్‌కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ బండా ప్రకాశ్, సీఎస్ శాంతికుమారి,ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలు జరిగినన్ని రోజులు సభ లోపల, వెలుపల శాంతియుత వాతావరణం ఉండాలని ఆకాంక్షించారు.
ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శాసనసభకు సకాలంలో చేరుకొనేలా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. బడ్జెట్ సమావేశాలు ఎక్కువ రోజులు జరుగుతాయని, గతంలో మాదిరిగానే ఈ సమావేశాలకు ప్రభుత్వం, అధికారులు సహకరించాలని కోరారు. సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని, సమాచారాన్ని తెలుగు, ఉర్దూ, ఆంగ్ల భాషల్లో ముద్రించాలని అధికారులకు సూచించారు. శాసన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ... సమావేశాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమష్టిగా పని చేయాలన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరుకావాలని సూచించారు. సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తామని శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.



ఉదయం

# జిల్లాలో సాగునీటికి ఇబ్బంది లేదు

**యాసంగి సాగులో సరిపడా నీటి లభ్యత**

**రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టీకరణ**



నల్లగొండ: నల్లగొండ జిల్లాలో ఆయా ప్రాజెక్టుల కింద సాగు చేస్తున్న పంటలకు సాగునీరు అందించేందుకు ఇబ్బంది లేదని,ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. యాసంగి సాగులో ఉన్న పంటలకు సాగునీరు అందడం లేదని వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దన్నారు. రైతులను తప్పుదోవ పట్టించేలా దుష్ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఉదయ సముద్రం ప్రాజెక్టుల కింద ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు ఎలాంటి నీటి కొరతలేదని ఆమె స్పష్టం చేశారు. రబి పంటలకు సాగునీటి విడుదల నిర్వహణపై మంగళవారం రాష్ట్ర మంత్రులు, చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన నేపథ్యంలో మంత్రుల ఆదేశాల మేరకు నల్లగొండ పట్టణ సమీపంలో ఉన్న ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను ఇరిగేషన్, రెవెన్యూ వ్యవసాయ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో 1.5 టిఎంసిల నీటికి గాను 0.86 టీఎంసీల నీటిని ఉదయ సముద్రం ద్వారా వదలడం జరుగుతున్నదన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు కింద ఉన్న 67,000 ఎకరాలకు ఈ నీరు సాగుబడికి వార బంది ప్రకారం పంట కోత వచ్చేవరకు ఇస్తామని తెలిపారు. అందువల్ల రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. ఉదయ సముద్రం డి-40 కింద ఉన్న 11 -ఎల్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

అనంతరం మాట్లాడుతూ 11 ఎల్ కింద ఉన్న మామిడాల, సర్వారం, ఇందుగుల, గోరింకలపల్లి గ్రామాలన్నిటికీ వారబంది ద్వారా నీరు వస్తుందని, ఈ గ్రామాల తర్వాత కూడా సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు. ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించేందుకుగాను రెవెన్యూ ,ఇరిగేషన్, వ్యవసాయ అధికారులతో సంయుక్తంగా ఉదయ సముద్రం ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టు కింద నీటి కొరత గాని, తేమ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, ఫిబ్రవరి నుండి ఎండలు తీవ్రమైన దృష్ట్యా కొంతవరకు నీరు తగ్గిన మాట వాస్తవమని ఆమె తెలిపారు. ఉదయ సముద్రంకు సాగునీటిని విడుదల చేసిన తర్వాత 30? భూగర్భ జలాలు పెరిగాయని అందువల్ల ఉదయ సముద్రం చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని చెప్పారు.ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ అధికారులందరూ సాగునీటిని ఎప్పటికప్పుడు నియంత్రణ చేస్తున్నట్లు, ఏ ప్రాంతానికి ఎంత నీటిని ఇవ్వాలనే విషయంపై ప్రతి రోజు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులు, ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. జిల్లాలోని అన్ని మండల వ్యవసాయ అధికారుల కార్యాలయాలలో ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వ్యవసాయానికి సంబంధించి సాగునీరు, తాగునీటి విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదులు సమర్పించవచ్చని, తక్షణమే సంబంధిత శాఖల అధికారులు

పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నకిరేకల్, మునుగోడు, నల్లగొండ నియోజకవర్గాల్లోని కెనాల్స్ ద్వారా సాగు చేసే భూములకు ఎలాంటి సాగునీటి కొరతలేదని, 10 రోజుల్లో ఇక్కడ కోతలు కూడా పూర్తికానున్నట్లు తెలిపారు. అయితే దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాల్లో సాగు చేస్తున్న వేరుశనగ పంటలు ఆలస్యంగా సాగు చేశారని, అక్కడ కూడా పంటలు ఎండిపోకుండా రైతులు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఉదయ సముద్రం ఈఈ శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్ వెంట ఉన్నారు.

## రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

**న్యూఢిల్లీ:** రీజినల్ రింగ్‌రోడ్డు కు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్‌లు వచ్చాక ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డు, హైవేల కోసం గడ్కరీతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సంగారెడ్డి - భువనగిరి - చౌటుప్పల్ వరకు ఆర్ఆర్ఆర్ టెండర్ల ప్రక్రియ పూర్తయింది. దాదాపు 95శాతం భూ సేకరణ కూడా పూర్తయింది. రూ.వెయ్యి కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి ఆరు లేన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గడ్కరీ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతున్నందున.. గుడిమల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులను గడ్కరీ ఆదేశించారు. 62 కి.మీ మేర శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు' అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

## అమెరికా స్టాక్ మార్కెట్లలో భారీ కుదుపు

న్యూయార్క్: అమెరికా స్టాక్ మార్కెట్లు దాదాపు 20 రోజుల వ్యవధిలోనే భారీగా పతనం అయ్యాయి. స్టాక్స్‌లోని మదుపర్ల సంపద 4 ట్రిలియన్ డాలర్ల మేర అంటే దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరైపోయింది. ఇది యూకే, ఫ్రాన్స్ వంటి దేశాల జీడీపీ కంటే ఎక్కువ కావడం గమనార్హం. ముఖ్యంగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ భయాలు సూచీలను వెంటాడుతున్నాయి. దీనికి ట్రంప్ అస్థిర విధానాలు తోడయ్యాయి. ఓవైపు మార్కెట్లు పతనం అవుతున్నా.. ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని శ్వేతసౌధంలోని ది నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ అధిపతి కెవిన్ హస్సెట్ట్ చెప్పారు. ఆర్థిక మాంద్యం భయాలను తోసిపుచ్చారు. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చెప్పేందుకు పలు కారణాలున్నాయన్నారు. ఇక సుంకాల విషయంలోని అస్పష్టత త్వరలోనే తొలగిపోతుందన్నారు. ఇక పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లపై తీసుకొనే నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎస్అండ్‌పీ 500 సూచీ ఫిబ్రవరి 19వ తేదీన నమోదు చేసిన ఆల్‌టైమ్ హై నుంచి ఇప్పటికి 8 శాతానికిపైగా విలువ కోల్పోయింది. నాస్‌డాక్ కాంపోజిట్ డిసెంబర్‌లో నమోదుచేసిన అత్యధిక విలువ నుంచి 10శాతం పతనమైంది. ఇక ఒక్క సోమవారమే 1.7 ట్రిలియన్ డాలర్ల సంపద కరిగిపోయింది. 2022 సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. ఇక మస్క్ నేతృత్వంలోని టెస్లా షేర్ ధర 15శాతం పతనం కావడం గమనార్హం. డిసెంబర్ 17 నుంచి ఈ సంస్థ షేరు విలువ 50శాతం ఆవిరైంది. నాడు అత్యధికంగా 479.86 డాలర్లు ఉండగా.. నేడు అది 222.15 డాలర్లకు చేరింది. వివిధ కారణాలు కలిసి ఓ ప్యాకేజీలా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా వాణిజ్య విధానాల్లో హఠాత్తుగా వస్తున్న మార్పులు, ఆర్థిక మాంద్యం భయాలు, స్టాక్స్ అధిక విలువలు వంటివి కారణమవుతున్నాయని లాజర్డ్ సీఈవో పీటర్ ఓర్స్‌జాగ్ వెల్లడించారు. ముఖ్యంగా ప్రధాన వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికో, ఐరోపాతో వాణిజ్య యుద్ధాల వల్ల చాలా కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను పునఃపరిశీలిస్తున్నాయన్నారు. అమెరికాలోని భారీ సంపన్నులపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటోంది. అక్కడి మార్కెట్లలో 50 శాతం విలువైన సంపద 1శాతం మంది వద్ద ఉంటుంది. ఇక 37శాతం విలువైన సంపద 10శాతం మంది వద్ద ఉంటుంది. 12శాతం వాటా 40శాతం మంది వద్ద కేంద్రీకృతమైంది. మిగిలిన 1శాతం వాటా 50శాతం మంది ప్రజల చేతిలో ఉందని ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ సెయింట్ లూయిస్ డేటా పేర్కొంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశం మార్పు దశలో ఉందని ఓ టీవీ షోలో అభివర్ణించారు. అదే సమయంలో ఆర్థిక మాంద్యం రాదని కచ్చితంగా చెప్పలేదు. యాంకర్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. తాను అలాంటి విషయాలను ఊహించడాన్ని కూడా ఇష్టపడనని చెప్పారు. ఇప్పుడు తమ ప్రభుత్వం చాలా పెద్దపని చేపట్టిందని.. ఈ క్రమంలో మార్పు దశ ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్ పతనానికి, ఆర్థిక మాంద్యానికి ట్రంప్ సర్కారు సిద్ధమైందనే సంకేతాలున్నట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. గోల్డ్‌మన్ శాక్స్ కూడా అమెరికాలో వచ్చే 12 నెలల్లో ఆర్థిక మాంద్యం వచ్చేందుకు 15-20శాతం అవకాశాలున్నాయని అంచనా వేసింది.

## పసుపు రైతుల ఆందోళన కనిపించడం లేదా



నిజామాబాద్: నిజామాబాద్ పసుపు రైతుల ఆందోళనలు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. పసుపు రైతుల ఆందోళనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.గిట్టుబాటు ధర రాక పసుపు రైతులు అల్లాడుతుంటే రేవంత్ ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. మాటలు చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ఎందుకు ముందుకు రావడం లేదని కవిత ప్రశ్నించారు. క్వింటా పసుపు పంటకు రూ.15 వేల ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు పసుపు పంటకు కనీసం రూ. 9 వేలు రాని పరిస్థితి ఉందన్నారు. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ధ్వజమెత్తారు. ఇది రైతులను నయవంచన చేయడమే, మోసం చేయడమేనని కవిత విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రూ.15 వేల మద్దతు ధర చెల్లిస్తూ పసుపు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు తీసుకువచ్చామని చెబుతున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ కనీసం రైతులను పరామర్శించడం లేదని మండిపడ్డారు. పసుపు బోర్డుకు చట్టబద్ధత లేకపోవడంతో రైతులకు ప్రయోజనాలు కలగడం లేదని అన్నారు. పసుపు పంటకు ధరలు పెంచుతామని, మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని పసుపు బోర్డు ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పారని .. కానీ ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి పసుపు రైతులను ఆదుకోవాలని కవిత డిమాండ్ చేశారు.

## అరవింద్ కేజ్రీవాల్‌కు ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఎదురుదెబ్బ తగిలింది. కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ 2019లో దాఖలైన పిటిషన్‌పై విచారణకు రౌస్ అవెన్యూ కోర్టు అనుమతించింది. మార్చి 18వ తేదీలోగా కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఢిల్లీ పోలీసులను అదేశించింది. కేజ్రీవాల్, ఆప్ మాజీ ఎమ్మెల్యే గులాబ్ సింగ్, మాజీ ద్వారక కౌన్సిలర్ నితిక శర్మ ఉద్దేశపూర్వకంగానే ప్రజా నిధులను దుర్వినియోగం చేస్తూ ఢిల్లీలోని వివిధ ప్రాంతాల్లో భారీ హోర్డింగ్‌లు పెట్టారని పిటిషనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరందరిపైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోర్టును కోరారు. దీనిపై అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ నేహా మిట్టల్ మంగళవారం నాడు ఢిల్లీ పోలీసులకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ ఆదేశాలిచ్చారు. దీనికి ముందు 2022లో ఈ ఫిర్యాదును మెట్రోపాలిటన్ మెజిస్ట్రేటు తోసిపుచ్చారు. అయితే సెషన్ కోర్టు ఆ నిర్ణయాన్ని కొట్టివేస్తూ పిటిషన్‌ను పునఃపరిశీలించాలని మెజిస్ట్రేట్‌ను ఆదేశించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 'ఆప్' పదేళ్ల పాలనకు బీజేపీ గండికొడుతూ ఘనవిజయం సాధించింది. ఈ క్రమంలో హోర్డింగ్‌ల పేరుతో ప్రజానిధుల దుర్వినియోగంపై కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదుకు కోర్టు ఆదేశాలివ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## కమాండెంట్ గంగారం మృతి కెటిఆర్ తీవ్ర సంతాపం

**సిరిసిల్ల:** తెలంగాణ సచివాలయ మాజీ సీఎస్ఓ, 17వ పోలీసు బెటాలియన్ కమాండెంట్ గంగారాం (58) మృతి చెందారు. లిఫ్ట్ లో పడి ఆయన దుర్మరణం చెందారు. ఈ ఘటనపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. పోలీసు శాఖకు ఉన్నతంగా సేవలందిస్తున్న గంగారాం మరణించడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ గంగారాం సోమవారం రాత్రి ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. సోమవారం రాత్రి తన బ్యాచ్ మెంట్ అయిన సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి నివాసానికి వెళ్లారు. స్నేహితుడిని కలిసి తిరిగి ఇంటికి బయల్దేరారు. ఈ క్రమంలో లిఫ్ట్ ఎక్కేందుకు బటన్ నొక్కగా.. డోర్ తెరచుకుంది. లిఫ్టు రాకపోయినా గేటు తెరచుకోవడంతో అది గమనించని గంగారాం మూడో అంతస్తు నుంచి గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న లిఫ్ట్‌పై పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించేలోపే గంగారాం మృతిచెందారు.

## పోలవరం ఎత్తును తగ్గించరాదు

**న్యూఢిల్లీ:** పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు, బడ్జెట్ లో పోలవరంకు కేటాయించిన నిధులు, పెరిగిన పోలవరం ప్రాజెక్టు ఖర్చు, విద్యారంగం తదితర అంశాలపై వైఎస్సార్‌సీపీ తన గళం వినిపించింది. ఉభయ సభల్లోనూ వైఎస్సార్‌సీపీ ఎంపీలు కొన్ని కీలకాంశాలు లేవనెత్తారు. మంగళవారం పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీ గురుమూర్తి.. లోక్‌సభలో మాట్లాడుతూ.. 'పోలవరం ఎత్తును 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు తగ్గించారు. పోలవరం ఎత్తు తగ్గించడం వల్ల స్టోరేజ్ కెపాసిటీ 194 నుంచి కేవలం 115 టీఎంసీలకే పరిమితమవుతుంది. దీనివల్ల సాగునీరు, తాగు నీటికి , విద్యుత్తు ఉత్పత్తి పైన తీవ్ర ప్రభావం పడుతుంది. ఒరిజినల్ పోలవరం డ్యాం ఎత్తు ప్రకారమే నిర్మించాలన్నారు. ఇటీవలబడ్జెట్‌లో పోలవరంకు అరకొరగా రూ. 5936 కోట్లు మాత్రమే కేటాయించారు. పెరిగిన పోలవరం ఖర్చును ఎవరు భరిస్తారు?, పోలవరం సిఈఓ ఆఫీస్ ను ఏపీకి తరలించాలి. ఏపీలో 17 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనుమతులు తీసుకుంది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం లేఖతో కడప మెడికల్ కాలేజీ పర్మిషన్ ను ఉపసంహరించారు. మౌలిక వసతులు లేవనే రాష్ట్ర ప్రభుత్వం లేఖతో ..మెడికల్ కాలేజీలకు పర్మిషన్ వెనక్కి తీసుకోవడం చరిత్రలో ఇదే తొలిసారి. 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకూడదు. వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తారా లేదన్న అంశంపై కేంద్రం స్పష్టత ఇవ్వాలి. వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ కు సొంత గనులు ఇస్తారా లేదో చెప్పాలి. దుగ్గరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయాలి. విభజన చట్టం ప్రకారం ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలి.

## జగన్ పాలనలో వ్యవసాయానికి పెద్దపీట

అమరావతి: గతంలో మా ప్రభుత్వంలో అనుసరించిన వ్యవసాయ విధానాలను నీతి ఆయోగ్ కూడా ప్రశంసించిందని మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. విపత్తు వస్తే సీజన్ ముగిసేలోపు పరిహారం అందించామన్నారు. విత్తనాలు, ఎరువులు రైతుల వద్దకే తీసుకెళ్లి అందించాం.. మేం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మేలు చేశాం.. వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి సివిల్ సప్లై డిపా÷-టం÷-మెంట్ చెల్లించాల్సిన బకాయిలు 5286 కోట్ల రూపాయలు అని మాజీ మంత్రి బొత్స అన్నారు. శాసనమండలిలో వ్యవసాయ సంక్షోభంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 60 శాతానికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు.. గత ప్రభుత్వంలో రైతులను సకాలంలో ఆదుకున్నాం అని అన్నారు. ఇక, వైసీపీ కార్యకర్తలు ఆత్మహత్య చేసుకుంటే రైతుల పేరుతో డబ్బులు తీసుకున్నారనడం కరెక్ట్ కాదు అని ఎమ్మెల్సీ బొత్స. ఇలా మాట్లాడటం రైతులను అవమానపరచడమే.. అధికారుల దగ్గర ఆత్మహత్యలు చేసుకున్న రైతుల లెక్కలు ఉన్నాయి.. మీ హయంలో పెండింగ్ లో ఉన్న చెల్లింపులు కూడా మేం వచ్చాక

చేశాం.. ఆ లెక్కలు కూడా మా దగ్గర ఉన్నాయని ఆయన చెప్పుకొచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రైతులకు మేలు జరగాలి అని బొత్స సత్యనారాయణ తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి కూటమి ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రూ. 20 వేలు ఇవ్వకుండా ఇప్పుడు మాట మార్చడంపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు పెట్టుబడి సాయం రూ. 20 వేలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు కేంద్రం ఇచ్చే నిధులతో కలిపే అనడం కచ్చితంగా రైతును మోసం చేయడమేనని వరుదు కళ్యాణి ఆక్షేపించారు. మంత్రి అచ్చెన్నాయుడి వ్యాఖ్యలు తీవ్ర నిరాశను కల్గించాయి. పెట్టుబడి సాయం రూ. 20 వేలు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారు. ఇప్పుడు కేంద్ర సాయంతో కలిపి రూ. 20 వేలు అంటున్నారు. మండలి సాక్షిగా రైతుకు వెన్నుపోటు పొడిచారు. ఈ ప్రభుత్వం రైతులను మోసం చేసింది. అన్నమో రామచంద్రా అనే పరిస్థితిని రైతుకు తీసుకొచ్చారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో వ్యవసాయం పండుగలా సాగిందన్నారు. కూటమి పాలనలో సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. గత ప్రభుత్వం పాలనలో నాణ్యమైన విత్తనాలు అందించారు. కూటమి పాలనలో నాణ్యమైన విత్తనాలే దొరకలేదు. పంటలకు గిట్టుబాటు ధర లేదు. కరువు సాయం లేదు.. క్రాప్ ఇన్సూరెన్స్ లేదు. మిర్చికి గతంలో రూ. 21 వేలకు పైగా మద్దతు ధర ఉంది. వైఎస్ జగన్ మిర్చి యార్డ్ ను సందర్శించే వరకూ ఈ ప్రభుత్వంలో కదిలిక రాలేదు. కూటమి ప్రభుత్వం చేసే సమీక్షలు రైతుకి మేలు చేయడానికా?.. కాలక్షేపానికా?' అని ప్రశ్నించారు. రూ. 8కి టమోటా కొంటామని చెప్పారు.. ఇప్పటివరకూ ఒక్క కిలో టమోటా అయినా ప్రభుత్వం కొనుగోలు చేసిందా? అని నిలదీశారు.

## కాశ్మీర్‌లో రెండు తీవ్రవాద సంస్థలపై నిషేధం

**న్యూఢిల్లీ:** జమ్మూ కశ్మీర్ కేంద్రంగా పనిచేస్తున్న రెండు సంస్థలపై కేంద్ర హోంశాఖ కొరడా ఝులిపించింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఆ రెండు సంస్థలపై ఐదేళ్ల పాటు నిషేధం విధిస్తున్నట్టు వేర్వేరు ప్రకటనల్లో తెలిపింది. అవామీ యాక్షన్ కమిటీ , జమ్మూకశ్మీర్ ఇత్తిహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎం) సంస్థలను చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద నిషేధిత సంస్థలుగా ప్రకటిస్తున్నట్టు పేర్కొంది. అవామీ యాక్షన్ కమిటీకి ఉమర్ ఫరూక్ సారథ్యం వహిస్తుండగా, జేకేఐఎంకు మసూర్ అబ్బాస్ సారథ్యం వహిస్తున్నారు. ఏఏసీ, జేకేఐఎంలు జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తూ భారత వ్యతిరేక ప్రచారం సాగిస్తున్నాయని ఎంహెచ్ఏ అధికారిక ప్రకటనలో పేర్కొంది. సాయుధ చొరబాట్లు, అంశాంతి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా అశాంతి రెచ్చగొడుతున్నట్టు తెలిపింది. జాతి వ్యతిరేక ప్రసంగాల చేయడం, హింసను ప్రేరేపించడం, రాళ్లు రువ్వడం వంటి ఘనటనల్లో ఉమర్ ఫరూక్, ఇతర సభ్యుల ప్రేమయంపై అనేక కేసులు నమోదుకావడాన్ని ప్రస్తావించింది. మసూర్ అబ్బాస్ నేతృత్వంలోని జేకేఐఎం జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తూ, భారత వ్యత్రిరేక ప్రచారం, ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతు ఇస్తోందని తెలిపింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల కోసం ఆ సంస్థ సభ్యులు నిధులు సేకరిస్తున్నటు పేర్కొంది. ఆయా కారణాల దృష్ట్యా 1967 చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద రెండు సంస్థలపైన ఐదేళ్ల పాటు నిషేధం విధిస్తున్నట్టు ఎంహెచ్ఏ స్పష్టం చేసింది.

## పాక్‌లో ప్రయాణికులతో రైలు కిడ్నాప్

**లాహోర్:** పాకిస్థాన్‌లో రైలు హైజాక్‌కు గురైన ఘటన కలకలం సృష్టిస్తోంది. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని వేర్పాటువాదులు ప్రయాణికుల రైలుపై దాడి చేశారు. వందల మందికి పైగా ప్రయాణికులను బందీలుగా తీసుకున్నామని ప్రకటించుకున్నారు. బలోచిస్థాన్‌లోని క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పెషావర్‌కు రైలు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. పెషావర్ వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై వేర్పాటువాదులు భారీస్థాయిలో కాల్పులు జరిపారని బలోచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రిండ్ వెల్లడించారు. ఈ ఘటన గురించి తెలియగానే అత్యవసర చర్యలు తీసుకోవాలని స్థానిక యంత్రాంగాన్ని ప్రభుత్వం ఆదేశించింది. వేర్పాటువాద మిలిటెంట్ గ్రూప్ బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఈ దాడికి బాధ్యత ప్రకటించుకుంది. తాము బందీలుగా తీసుకున్నవారిలో భద్రతాసిబ్బంది కూడా ఉన్నారని తెలిపింది. పక్కా ప్లానింగ్‌తో ఆ గ్రూప్ రైల్వేట్రాక్‌ను పేల్చివేయడంతో జాఫర్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. దాంతో మిలిటెంట్లు వెంటనే రైలును తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు. ప్రయాణికులందరినీ బంధించారు. ఈ దాడిలో ఆరుగురు మిలిటరీ సిబ్బంది మృతి చెందినట్లు బీఎల్ఏ వెల్లడించింది. తమపై ఏదైనా మిలిటరీ ఆపరేషన్‌కు ప్రయత్నిస్తే.. ప్రయాణికులందరినీ చంపేస్తామని బెదిరించింది. ఈ ఘటనలో రైలు డ్రైవర్ గాయపడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఘటనాస్థలానికి సహాయక, భద్రతా సిబ్బంది చేరుకున్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. బందీలను విడిపించేందుకు పాక్ భద్రతాబలగాలు యత్నిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. బలోచిస్థాన్ వేర్పాటువాదులు పాక్‌లో వరుసగా దాడులకు పాల్పడుతున్నారు. పోలీస్ స్టేషన్లు, రైల్వేలైన్లు, వాహనాలపై దాడులు చేస్తున్నారు. సాయుధులు ప్రధాన హైవేను స్తంభింపజేసి బస్సులో నుంచి ప్రయాణికులను కిందకు దించి వారి గుర్తింపు కార్డులను చూసి మరీ కాల్చిచంపిన ఘటనలు చోటుచేసుకున్నాయి. బలోచ్ ప్రజల స్వయంనిర్ణయాధికారం, పాకిస్థాన్ నుంచి ప్రత్యేక ప్రాంత ఆవిర్భావాన్ని కోరుతూ బీఎల్ఏ 2000 సంవత్సరం ప్రారంభం నుంచి పాక్ సైన్యంపై దాడులకు పాల్పడుతోంది. పాక్‌తో పాటు అమెరికా, యూకే దీన్ని ఉగ్ర సంస్థగా ప్రకటించాయి.

బలోచిస్థాన్ ప్రాంతం నైరుతి పాకిస్థాన్, ఆగ్నేయ ఇరాన్, దక్షిణ అఎ÷-గానిస్థాన్‌లలో వ్యాపించి ఉంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా బలోచిస్థాన్ ద్వారా వెళ్తుండటం ఈ దాడులకు ప్రధాన కారణం. ఆర్థిక వృద్ధికి సిపెక్ తోడ్పడుతుందని పాకిస్థాన్ ప్రభుత్వం ఆశిస్తుండగా.. తమ ప్రాంత వనరులను కొల్లగొట్టడానికి ఇదొక ఎత్తుగడ అని, దీనివల్ల తమకు ఎలాంటి ప్రయోజనం లేదని స్థానికులు భావిస్తున్నారు. సిపెక్‌కు సంబంధించిన ప్రాజెక్టులు, సిబ్బందిపై ముఖ్యంగా చైనీయులపై ఇటీవల

దాడులు అధికమయ్యాయి. బలోచ్ వేర్పాటువాదాన్ని పాకిస్థాన్ ఉక్కుపాదంతో అణచివేస్తుండటంతో పరిస్థితులు మరింత జటిలంగా మారుతున్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ లెక్కల ప్రకారం 2011 నుంచి దాదాపు పదివేల మంది బలోచ్ ప్రజలు అదృశ్యమయ్యారు.

# నేటి నుంచే అసెంబ్లీ 17న లేదా 19న బడ్జెట్..!!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

తొలిరోజు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ స్పీచ్
14న హెూలీ హాలిడే 17న లేదా 19న బడ్జెట్
సభ ముందుకు రానున్న 42% బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు




హైదరాబాద్, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటి నుంచి మొదలు కానున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్తో పాటు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సభ ఆమోదం తీసుకోనున్నారు. నేడు తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి..గవర్నర్ ప్రసంగం ఉంటుంది. గవర్నర్ ప్రసంగం పై మరుసటిరోజు ధన్యవాద తీర్మానం ఉంటుంది. 14న హెూలీ కావడంతో సభ జరగదు. ఒకవేళ ధన్యవాద తీర్మానం చర్చ కౌన్సిల్లో పూర్తి కాకపోతే 15న కూడా దానిపై చర్చించే చాన్స్ ఉంది. 17న ఎస్సీ వర్గీకరణ బిల్లుపై, 18న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులపై అసెంబ్లీలో చర్చించి ఆమోదం తీసుకుంటారని సమాచారం. ఈ నెల 19న రాష్ట్ర బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తున్నది. ఆ తర్వాత పద్దులపై చర్చించనున్నారు. నెలఖారు వరకు బడ్జెట్ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. ఒకవేళ రాష్ట్ర బడ్జెట్ను 17న పెడితే చివరలో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు పెట్టే అవకాశం ఉంటుంది. బీఏసీ సమావేశంలో చర్చించిన తరువాత సభ నిర్వహించే రోజులపై పూర్తి క్లారిటీ రానుంది.

బీసీ, ఎస్సీ ఎజెండాతో ప్రభుత్వం ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు

బడ్జెట్ సమావేశాలు ఈసారి గరం గరంగా సాగనున్నట్లు తెలుస్తున్నది. మాజీ సీఎం, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా సభకు హాజరవుతానని సంకేతాలు పంపించారు. దీంతో మొత్తం బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు రోజూ ఆయన వస్తారా లేక ఒకటి, రెండు రోజులు మాత్రమే వస్తారా? అనేదానిపై క్లారిటీ లేదు. ప్రతిష్టాత్మకమైన 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులతో పాటు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించనుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో సభలో వ్యవహరించనున్నట్లు తెలుస్తున్నది. ఇందుకోసం గత ప్రభుత్వం పదేండ్లలో బీసీలు, ఎస్సీలకు ఏం చేసిందనే దానిపై బీఆర్ఎస్ ను ఎండగట్టనుంది. దేశవ్యాప్తంగా కులగణన చేసి బీసీలకు తగిన విధంగా రిజర్వేషన్లు కల్పించాలని బీజేపీ ని కార్నర్ చేయనుంది. సాగు, తాగునీటితో పాటు రుణమాఫీ, రైతు భరోసా, గురుకులాలు, గ్యారంటీల అమలుపై అధికార పక్షాన్ని ప్రతిపక్షాలు ఇరుకున పెట్టేందుకు సిద్ధమవుతున్నాయి.

అన్ని ప్రశ్నలకు అధికారులు పూర్తి సమాధానాలు పంపాలి: సీఎస్

అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలకు సంబంధించి ఉన్నతాధికారులతో సీఎస్ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆఫీసర్లకు ఆమె సూచించారు. బడ్జెట్ సెషన్లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించు కోవాలన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సీఎస్ స్పష్టంచేశారు.

# యువత పోరును విజయవంతం చేయాలి

రాయచోటి, మార్చి 11: (ఉదయం ప్రతినిధి)



ఎన్నికల ముందు అబద్ధపు హామీలిచ్చి అధికారం చేపట్టిన తరువాత యువతను, నిరుద్యోగులను, విద్యార్థులను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు . మంగళవారం రాయచోటిలో శ్రీకాంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగ భృతి,ఫీజు రీయంబర్స్ మెంట్,మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ ఉపసంహరణ అంశాలపై ఈ నెల 12 న యువత పోరు పేరిట శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించాలన్న ఉద్దేశ్యంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారని ,ఆ పథకాన్ని వారి తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమర్థవంతంగా అమలు చేశారని ఆయన గుర్తు చేశారు.గత జగన్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసిందని, అమ్మఒడి, విద్యాకానుక,విద్యాదీవెన, వసతి దీవెన,నాడు నేడు పథకాలను పెట్టారన్నారు.కానీ నేడు ఫీజు రీయంబర్స్ మెంట్ కు ఈ ప్రభుత్వం సక్రమంగా నిధులు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారన్నారు. 5 త్రైమాసికాలు గా ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు పెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ 4 వేల కోట్లు ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు పెట్టిందన్నారు. ఎన్నికల సమయంలో జాబు కావాలంటే బాబు రావాలన్నారు.ఏటా జనవరి 1 న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు.20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు, పరిశ్రమలు తీసుకువస్తామని చెప్పారన్నారు. వర్క్ ఫ్రమ్ హెూం కోసం హైటెక్ టవర్లు కడతామని చెప్పారన్నారు. మెగా డీఎస్సీ పై సాకులు చూపుతూ కాలయాపన చేస్తున్నారన్నారు .నిరుద్యోగులకు నెలకు రూ 3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేస్తున్నారన్నారు. నిరుద్యోగ భృతి హామీ అమలు చేయాలంటే ఏడాదికి రూ 7200 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది.. కానీ బడ్జెట్ లో కేటాయింపులను కూటమి ప్రభుత్వం చేయలేదన్నారు. నిరుద్యోగ యువతకు 10 నెలలకు బాకీ పడ్డ రూ 30 వేల భృతిని తక్షణమే చెల్లించాలని ఆయన కోరారు.తల్లికి వందనానికి (అమ్మఒడి) ఎగనామం పెట్టారన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో వైద్య విద్యార్థుల భవిష్యత్ కోసం ఒకొక్కటి రూ వెయ్యి కోట్ల చొప్పున 17 మెడికల్ కళాశాలలుకు రూ 17 వేల కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు. నూతన మెడికల్ కళాశాలల నిర్మాణాలలో యాభై శాతానికి పైగా పనులు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశలలో నిర్మాణాలలో ఉన్నాయని, వాటి ప్రయివేటీ కరణ చేస్తుండడం దుర్మార్గమన్నారు.పులివెందుల తదితర మెడికల్ కళాశాలలకు కేంద్ర ప్రభుత్వం మెడికల్ సీట్లను కేటాయిస్తే అది వద్దు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి లేఖ రాసారన్నారు. రాష్ట్ర వైద్య విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపైన,ప్రయివేటీకరణకు వ్యతిరేఖంగా మేధావులు, విద్యావంతులు,ప్రజలు గళమెత్తి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.కూటమి ప్రభుత్వం పది నెలల పాలనలో కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్నవాటిని తొలగిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.వాలంటీర్లు, చిరుద్యోగులను తొలగిస్తున్నారని, ఆప్కాస్ రద్దుకు చర్యలు చేపట్టడంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందన్నారు.ఈ నెల 12 న బుధవారం ఉదయం 10 గంటలకు యువత పోరు కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పోలీసు వారి నిబంధనల మేరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టి, కలెక్టర్ కు వినతి పత్రం అందచేయడం జరుగుతుందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్ రెడ్డి

# పట్టుదల గల ప్రజా నాయకుడు రితీష్ రెడ్డి

బద్వేల్ ఉదయం ప్రతినిధి



అభివృద్దేప్రధాన లక్ష్యంగా ప్రజల మనసులను తెలుసుకున్న పట్టుదలగల ప్రజానాయకుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ (ఇంచార్జ్) సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి అని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఓ ప్రకటనలో కొనియాడారు. బద్వేల్ నియోజకవర్గం ప్రాంతం అభివృద్దే లక్ష్యంగా చేసుకొని ప్రజల మనసులను తెలుసుకొని వారి తాతగారైన మాజీ దివంగత మంత్రి వీరారెడ్డి ట్రస్టు ద్వారా మరియు విద్య సంస్థల ద్వారా నిరుద్యోగ నిర్మూలనకు అభివృద్ధి అంటే ఇలా ఉండాలి నాయకుడు అంటే ఇలా నడుచుకోవాలి అనే దృక్పథంతో బద్వేల్ నియోజకవర్గం ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు గ్రామాలలో తారు రోడ్లు, సిమెంట్ రోడ్లను, పట్టణాలలో సీసీ రోడ్లను మురుగు కాలువలు పరిశుభ్రంగా ఉండేందుకు అనేక రకాలు చర్యలు తీసుకుంటూ ముందుకు నడుస్తున్నాడని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు బద్వేల్ నియోజకవర్గం లో శరవేగంగా జరుగుతున్నాయని అందుకు నియోజవర్గ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డికృషి చెప్పలేనిదని మంచూరు సూర్యనారాయణ అన్నారు.

# సత్తెనపల్లిలో వృద్ధులకు అన్నదానం

సత్తెనపల్లి, ఉదయం న్యూస్, మార్చి 11 :



ఏపీ కౌలు రైతు సంఘం నరసరావుపేట ఏరియా నాయకుడు, నరసరావుపేట మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన మట్టం తిరుపతి స్వామి 20 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సత్తెనపల్లి పట్టణంలోని మాతృశ్రీ మొల్లమాంబ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ, వృద్ధులకు. వికలాంగులకు. పేద ప్రజలకు పలు సందర్భంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు దాసరి తిరుపతిరావు, ఎం. వి. రాఘవేంద్రరావు, ఆశ్రమ నిర్వాహకులు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# మై డ్రీమ్ కాంపిటేటివ్ ఎక్జామ్‌లో సత్తా చాటిన గుడ్ షప్పర్డ్ స్కూల్ విద్యార్థులు

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఎమ్మిగనూరు:-పట్టణంలోని గుడ్ షప్పర్డ్, గుడ్ బేస్ పాఠశాలలలో ఆర్పీఎస్(రాయలసీమ విద్యార్థి పోరాట సమితి )ఆధ్వర్యంలో 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన "మై డ్రీమ్ కాంపిటిటేటివ్ టెస్ట్"ను ఫిబ్రవరి నెలలో నిర్వహించారు.మైడ్రీమ్ కాంపిటేటివ్ ఎక్జామ్ లో ప్రతిభను కనబరచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ జాన్ మోసెస్ బహుమతులు,మొమెంటోస్ ,మెడల్స్ మరియు సర్టిఫికెట్లను అందచేసి విద్యార్థిని,విద్యార్థులను అభినందించారు.
ఈ సందర్భంగా జాన్ మోసెస్,రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర రాష్ట్ర సహాయ కార్యదర్శి నల్లారెడ్డి యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు కాంపిటేటివ్ ఎక్జామ్స్ పట్ల భయాన్ని పోగొట్టి భవిష్యత్తులో వారికి ఎదురయ్యే వివిధ కాంపిటేటివ్ ఎక్జామ్స్ ను ధైర్యంగా ఎదురుకోవాలనే ఉద్దేశంతో మై డ్రీమ్ కాంపిటీటివ్ ఎగ్జామ్ ను ప్రతిసంవత్సరం నిర్వహించడం జరుగుతుందని అందులో టాపర్స్ గా నిలిచిన విద్యార్థిని,విద్యార్థులకు వారి ఎదుగుదలకు ఉపయోగపడే మెమొంటోస్ అందచేయడం సంతోషకరమైన విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లాలి

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



గిరిజన ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు రాబోయే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులు తో ఉత్తీర్ణత కావాలి ప్రిన్సిపాల్ ప్రభాకర్ నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వగిరిజన సంక్షేమ బాలుర గురుకులఆశ్రమ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో పదవతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ పాఠశాలలో 300 మంది విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులు 33 మంది ఉన్నారని ఆయన తెలిపారు. పదో తరగతి విద్యార్థుల కోసం అధ్యాపకులు వచ్చే ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి వారిని నిష్ణాతులుగా చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 17 నుండి జరగనున్న పదో తరగతి పరీక్షలను విద్యార్థులు కష్టపడి రాయాలని నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపల్ ప్రభాకర్ వివరించారు.

# 15న సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం... ఎంపీడీవో విశ్వమోహన్

తుగ్గలి:ఉదయం న్యూస్



మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక స్త్రీ శక్తి భవన ఆవరణంలో మార్చి 15వ తేదీన 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కర్నూలు జిల్లాలో 1-4-23 నుండి 31-3-24 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో చేపట్టిన పనులకు 18వ విడత సామాజిక తనిఖీలో భాగంగా ఫిబ్రవరి 17 నుండి మార్చి 14 వరకు సామాజిక తనిఖీపై గ్రామ సభలను నిర్వహించినట్లు ఎంపీడీవో తెలియజేశారు.గ్రామ సభలో తనిఖీ యందు వచ్చిన అంశాలను బహిరంగంగా చర్చించుటకు మార్చి 15 శనివారం ఉదయం 8:30 గంటలకు బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు,ఉపాధి కూలీలందరూ హాజరు కావాలని ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.

# కోట కందుకూరు గ్రామంలో రూ.40 లక్షలతో అభివృద్ధి పనులు..

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



ఆళ్లగడ్డ మండలంలోని కోట కందుకూరు గ్రామంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సహకారంతో రూ.40 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులను చేపట్టినట్లు గ్రామ టిడిపి నాయకులు కాంట్రాక్టర్ నన్నేభాయ్ గారి జిలాన్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఈ నిధులతో స్థానిక చాంద్ వీధిలో సీసీ రోడ్ల నిర్మాణం పనులను చురుకుగా నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. సీసీ రోడ్లను పూర్తి నాణ్యతగా నిర్మించడం జరిగిందని కాంట్రాక్టర్ నన్నే బాయ్ జిలాని పేర్కొన్నారు.

# పెద్దబోధనం గ్రామాలలో పొలంపిలుస్తోంది

ఉదయం న్యూస్ చాగలమర్రి



ఈ రోజు చాగలమర్రి మండలంలోని నేలంపాడు మరియు పెద్దబోధనం గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్ళగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి గారు స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారితో కలిసి పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో ఎ.డి.ఎ గారు మాట్లాడుతూ మొక్కజొన్న అధికంగా సాగు చేస్తున్న రైతులు పంట మార్పిడి చేసుకోవాలని లేనిచో దిగుబడులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. మొక్కజొన్న పంట అధిక పోషకాలు నేల నుండి గ్రహిస్తున్నందున మినిము, పెసర, కంది వంటి పంటలతో పంట మార్పిడి చేసుకోవడం మంచిదని తెలిపారు. అదే విధంగా ఈ పంట నమోదు గడువు పూర్తి అయినందున నమోదు చేసుకున్న రైతులు తమ వివరాలు సరిచూసుకోవాలని ఏవైన తప్పులు ఉన్నచో సంబంధిత రైతు సేవా కేంద్రాలలో శుక్రవారంలోపు సరిదిద్దుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి రైతు విశిష్ట సంఖ్య యొక్క ప్రాముఖ్యతను తెలిపి పొలం కలిగ్గ ప్రతి రైతు ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతు విశిష్ట సంక్య తప్పనిసరి అని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# యువత పోరును విజయవంతం చేయండి... వైఎస్ఆర్సిపి

తుగ్గలి:ఉదయం న్యూస్:



ఈనెల 12న జిల్లా కేంద్రమైన కర్నూల్ యందు వైయస్సార్సీపి ఆధ్వర్యంలో నిర్వహించే యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,యువత పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలిలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు,ప్రజాప్రతినిధులు విడుదల చేశారు.ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక హామీలను గాలికి వదిలేసిందని వారు ప్రభుత్వంపై మండిపడ్డారు.ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు 3000 భృతి ఇవ్వాలని, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన 4600 కోట్లు బకాయిలను విడుదల చేయాలని, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# యువత పోరును గంగుల ఆధ్వర్యంలో జయప్రదం చేయండి : చీమల రమేష్

ఉదయం న్యూస్ శిరివెళ్ల




శిరివెళ్ల (జీనేపల్లె) :- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రేపు (12-03-2025 వ తేదీ బుధవారం రోజున) ఉదయం 10.00 గం.లకు విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ దగాచేస్తున్న కూటమి సర్కార్ పై చేస్తూన్న నిరసన కార్యక్రమానికి నంద్యాల జిల్లాలోని ఏడు నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సిల ఆధ్వర్యంలో జరిగే యువత పోరు కు వై.యస్.ఆర్.సి.పి తరపున విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి వేలాదిగా తరలి రావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి సిరివెళ్ల మండల వైస్ ఎంపీపీ చీమల రమేష్ రాయల్ కోరారు నంద్యాల లోని ఉదయనంద హెూటల్ దగ్గర నుండి మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు కావున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు మరియు మీడియా మిత్రులందరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా చీమల రమేష్ రాయల్ పిలుపునిచ్చారు

# కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసింది హామీలు విస్మరించి నిరుద్యోగులను దారుణంగా ముంచింది! నందవరం మండల వైసీపీ నేతలు

ఎమ్మిగన ఉదయం న్యూస్ ప్రతినిధి




ఎమ్మిగనూరు పట్టణం, వైయస్ ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు నందవరం మండల నందవరం మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్ గారు, వైయస్ఆర్ సిపి రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్ లక్ష్మి కాంత్ రెడ్డి గారు, వైయస్ఆర్ సిపి రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి జి. విరూపాక్షి రెడ్డి గారు,వైయస్ఆర్ సిపి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు డి.నజీర్ అహమ్మద్ గారు, వైయస్ఆర్ సిపి నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి గారు, కె.ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి గారు, శ్రీనివాస్ రెడ్డి గారు కలసి "యువత పోరు" పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం యువత, నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ముఖ్యంగా ఉద్యోగ కల్పనపై ఇచ్చిన హామీలను విస్మరించి, నిరుద్యోగులను మోసం చేయడమే కాకుండా, జాబ్ క్యాలెండర్ పేరుతో మోసపూరిత ప్రకటనలు చేస్తూ వారి జీవితాలతో ఆటలాడుతోందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాల హామీ ఇచ్చి యువతను ఆశలు పెట్టుకునేలా చేసింది. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా మౌనం వహిస్తోంది. గత ప్రభుత్వం అమలు చేసిన నిరుద్యోగ భృతి పథకాన్ని రద్దు చేయడం, ఉద్యోగాల కల్పన పూర్తిగా నిలిపివేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని నేతలు విమర్శించారు.అంతేకాక, మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రయత్నం ద్వారా పేద విద్యార్థులకు నష్టం కలిగించే కుట్ర జరుగుతోందని, ప్రభుత్వ జోక్యం లేకుంటే సామాన్య ప్రజలకు మెడికల్ విద్య అందుబాటులో ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, "తల్లికి వందనం" పథకం అమలుపై స్పష్టత లేకపోవడం, వికలాంగుల పింఛన్లను కోతపెట్టడం, పాత సర్టిఫికెట్లను తిరస్కరించడం వంటి చర్యల ద్వారా ప్రభుత్వం సామాన్య ప్రజలను కష్టాల్లోకి నెట్టివేస్తోందని విమర్శించారు.ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించాల్సిన సమయంలో, అధికార పక్ష ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడం కూటమి ప్రభుత్వ అసలు స్వరూపాన్ని బయటపెడుతోంది. ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి, స్వప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వైసీపీ నేతలు ధ్వజమెత్తారు.యువత పోరు" – మార్చి 12న భారీ ప్రదర్శనఈ పరిస్థితుల నేపథ్యంలో, మార్చి 12న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "యువత పోరు" కార్యక్రమం నిర్వహించనుంది. ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున యువత, కార్యకర్తలు, అభిమానులు ఈ పోరాటంలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో వెంకటాపురం బజరి గారు నందవరం మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొగమంచులో ప్రయాణం చేస్తున్నారా?



ఉదయం న్యూస్ :గత 3 రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ఉదయం పోగమంచు, మధ్యాహ్నం సమయానికి ఎండ కొడుతోంది. దీంతో ఉదయం పూట వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుంది. పొగమంచు కమ్ముకొని ఉన్న సమయంలో వాహనాలను నడిపేటప్పుడు కచ్చితంగా ఫాగ్ లైట్లు వెలుగుతూనే ఉండాలి. ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొనే ప్రమాదం ఉంది. అలాగే నెమ్మదిగా డ్రైవ్ చేయాలి. రాత్రి వేళల్లో హైబీమ్ లైట్లకు బదులు లోబీమ్ లైట్లను. వినియోగించాలి.

# మాట తప్పి మోసం చేయడం అంటే ఇదే మరి: షర్మిల

ఉదయం న్యూస్




అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. రాష్ట్రంలో అంగన్వాడీలు ఆందోళనల బాటపడుతుండడం పట్ల ఆమె స్పందించారు. మాట తప్పి మోసం చేయడం అంటే ఇదేనని, తమ గోడు వినిపించాలనుకున్న అంగన్వాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమని ఆమె విమర్శించారు. వారి గొంతు నొక్కి, ఆందోళనలను అణిచివేయడం కూటమి ప్రభుత్వ నియంతృత్వ చేష్టలకు పరాకాష్ఠ అని పేర్కొన్నారు. అంగన్వాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని, వెంటనే వారిని పిలిచి ప్రభుత్వం చర్చలు జరపాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అంగన్వాడీల ప్రధాన డిమాండ్లునెలకు గౌరవ వేతనం రూ.26 వేలు ఇవ్వాలి.గ్రాట్యూటీ చెల్లింపు హామీని అమలు చేయాలి.మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా పరిగణించాలి.హెల్పర్ల పదోన్నతిపై నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి.పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.విధి నిర్వహణలో అంగన్వాడీలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు మట్టి ఖర్చుల కింద రూ.20 వేలు ఇవ్వాలి.వీటితో పాటు ఇతర 12 డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై ప్రకటన చేయాలని వైఎస్ షర్మిల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని హెచ్చరించారు.

# కేసీఆర్ జీతం నిలిపివేయండి కాంగ్రెస్ ఫిర్యాదు:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. కేసీఆర్ ప్రతిపక్ష నేతగా జీతభత్యాలు పొందుతూ అసెంబ్లీకి రావడం లేదంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, అసెంబ్లీ సెక్రటరీకి హస్తం నేతలు ఫిర్యాదు చేస్తూ వినతి పత్రం అందజేశారు. మాజీ సీఎంకు వేతనం నిలిపివేయాలంటూ కాంగ్రెస్ లీడర్లు కోరారు. అలాగే ఇన్ని రోజులు కేసీఆర్‌కు ఇచ్చిన జీతాన్ని కూడా రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. గత 14 నెలల నుంచి ఆయనకు ఇచ్చిన పదవిని సరిగ్గా నిర్వర్తించడం లేదని, ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడంలో కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని.. అందువల్ల ఇన్ని రోజులుగా ఆయనకు ఇచ్చిన జీతాలను రికవరీ చేయాలని హస్తం నేతలు లేఖలో కోరారు. ప్రజల సొమ్మును కేసీఆర్ జీతంగా వాడుకుంటున్న నేపథ్యంలో వేతనాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

ఆడబిడ్డల జోలికొచ్చారో,

ఇక ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు స్పందిస్తూ కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయనను కించపరిచే అవకాశం ఉందని, హేళన చేసే ఛాన్స్ ఉంది కాబట్టే ఆయన అసెంబ్లీకి

రావడం లేదని చెప్పుకొస్తున్నారు. ఒకవేళ కేసీఆర్ అసెంబ్లీకి వస్తే

ర్యాగింగ్ చేస్తారనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ నేతలు పదే పదే అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేస్తున్నారనేది బీఆర్ఎస్ నేతల మాట. దీనిపై హస్తం నేతలు మాట్లాడుతూ. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినా ఆయనను ర్యాగింగ్ చేసే అవకాశం లేదని, ప్రతిపక్ష నేతగా, పది సంవత్సరాలు ముఖ్యమంత్రి గా చేసిన వ్యక్తిగా ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం, మర్యాద ఇస్తామని తెలిపారు. అలాగే కేసీఆర్ ఇచ్చే సూచనలు, సలహాలు తీసుకుంటామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. స్పీకర్‌కు కాంగ్రెస్ నేతలు వినతిపత్రం ఇచ్చారు దీన్ని పరిశీలించాల్సిందిగా అసెంబ్లీ సెక్రటరీకి రికమెండ్ చేస్తూ స్పీకర్‌కు లేఖను పంపించారు.

## భారత్‌లోకి అక్రమంగా చొరబడితే 7 ఏళ్ల జైలు శిక్ష.? 5 లక్షల జరిమాన

### లోక్‌సభలో ది ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు:

న్యూఢిల్లీ, ఉదయం న్యూస్



లోక్‌సభలో ది ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది బిల్లును లోక్‌సభలో కేంద్ర మంత్రి నిత్యానందరాయ్ ప్రవేశపెట్టారు. అక్రమ చొరబాటు దారులకు కఠిన శిక్షలు విధించేలా చట్టం రూపొందించింది ప్రభుత్వం. భారత్‌లోకి అక్రమంగా చొరబడితే 7 ఏళ్ల జైలు శిక్ష రూ.5 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది. అక్రమంగా పాస్‌పోర్టులు, వీసాలు పొందితే చర్యలు తీసుకోవచ్చు. ఈ మేరకు ఇమ్మిగ్రేషన్ అధికారులకు మరిన్నిఅధికారాలు అప్పగిస్తూ బిల్లును రూపొందించారు. తాజా బిల్లు ప్రకారం వారెంట్ లేకుండానే అరెస్ట్ చేసే అధికారం ఇమ్మిగ్రేషన్ అధికారులకు సంక్రమించనున్నాయి.

# నీళ్లను ఆంధ్రాకు వదిలి పెట్టి తెలంగాణలో పంటలను ఎండబెడుతున్నారు: కేటీఆర్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం




కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పక్కన పెట్టిందని విమర్శ

కాంగ్రెస్ వచ్చింది కరవు తెచ్చిందని ఎద్దేవా,

బీఆర్ఎస్ హయాంలో రెండు పంటలకు నీరు ఇచ్చామన్న కేటీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పక్కనపెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలిపెట్టడం ద్వారా తెలంగాణలో పంటలను ఎండబెడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు రెండు పంటలు పండించుకోవడానికి నీళ్లు ఇచ్చామని అన్నారు. ఆయన మాట్లాడుతూ. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కరవును తెచ్చిందని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమవుతోందని ఆయన విమర్శించారు. సాగుకు సరిపడా నీళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన పంట ఎండిపోతుంటే ఏం చేయాలో తెలియక కొందరు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కేసీఆర్ పాలనలో ఎండాకాలంలోనూ చెరువులు నిండుగా కనిపించాయని, నేడు అదే చెరువులు నీళ్లు లేక వెలవెలపోతున్నాయని అన్నారు.

బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు, పంట కొనుగోళ్లతో రైతు సంతోషంగా ఉన్నాడని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా రైతు భరోసా రాక, సాగునీరు ఇవ్వక, విత్తనాలు, ఎరువులు ఇవ్వక రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతలపై కక్ష కట్టారని ఆరోపించారు.

# ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటివిశ్వకర్మ

ఉదయం న్యూస్ వనపర్తి.



వనపర్తి జిల్లావనపర్తి పట్టణంలోనిస్వర్ణకార వృత్తిలోనిస్వర్ణకారులుకేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటివిశ్వకర్మ యోజన పథకం ద్వారావనపర్తి పట్టణంలోరామాలయం దగ్గర ఉన్నటువంటివిశ్వకర్మ యోజన శిక్షణ కేంద్రంలోస్వర్ణకారుల వృత్తిలో60 మంది స్వర్ణకారులు శిక్షణ పొందారు.విశ్వకర్మ యోజన పథకం కిందస్వర్ణకార వృత్తిలోశిక్షణ పొందినవనపర్తి పట్టణస్వర్ణకారులు.అశోక్ శ్యాంసుంధరాచారి కటకం రమేష్ కే.సంతోష్ ఎన్.విష్ణు మురళి జె.నరసిహ్మాచారి చందు జీ.శివ బి.రాము.

# హుస్నాబాద్ లో ఏసిపి కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

హుస్నాబాద్ లో అనంతరం ఎసిపి కార్యాలయ నూతన భవనాన్ని పరిశీలించారు
హుస్నాబాద్ ఎసిపి సతీష్ చైర్ లో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు.
కార్యక్రమంలో పాల్గొన్న ఐజి రమేష్ రెడ్డి ఐపీఎస్, సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి, సీపీ అనురాధ, ఇతర ముఖ్య అధికారులు
మంత్రి పొన్నం ప్రభాకర్.
హుస్నాబాద్ ఎసిపి కార్యాలయాన్ని పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ ఎండి రమేష్ రెడ్డి, సీపీ,ఇతర అధికారులతో కలిసి ప్రారంభించుకోవడం జరిగింది
గతంలోనే ఎసిపి కార్యాలయం ఫౌండేషన్ ఏర్పాటు చేసినప్పటికీ నిర్మాణానికి ఆలస్యం జరిగింది
పెండింగ్ పనులు పూర్తి చేసుకోవడం జరిగింది.
ప్రజలు వస్తె అందరికీ న్యాయం జరిగేలా కార్యాలయం ఉండాలి
పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు.
హుస్నాబాద్ ప్రాంతంలోశాంతి భద్రతల విషయంలో సమస్య ఏర్పడినప్పుడు అండగా ఉంటామని భరోసా కల్పించాలి.
ముఖ్యమంత్రి ఆలోచన లో ఫ్రెండ్లీ పోలీస్ అంటే నేరస్తుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి.. బాధితులు వస్తే దగ్గరకు చేర్చుకొని న్యాయం చేయాలి.

# చట్టసభలను చులకన చేయడం తగదు !

చట్టసభలకు ఎన్నికైన వారు..సభకు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా నడుచుకోవాలి. సభలో ప్రజల పక్షాన నిలబడాలి. హోదాతో సంబంధం లేకుండా నడుచు కునేలా చూసుకోవాలి. అయితే తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర పరిస్థితి నెలకొంది. ప్రతిపక్షహోదా కలిగిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చట్టసభలకు రావడం లేదు. సభలో ప్రజాసమస్యలపై చర్చించడం లేదు. ప్రతిపక్ష హోదా ఉన్నా కూడా యాన సభకు రాకుండా మొహం చాటేస్తున్నారు. పదేళ్లపాటు సిఎంగా పని చేసిన కెసిఆర్ విపక్షానికి పరిమితం కావడంతో ఇక ప్రజలతో పనేం అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రభుత్వం బాగా పనిచేయడం లేదని, ఇక అంతు తేలుస్తానని బయటనుంచి మాట్లాడుతున్నారు. కానీ సభకు వచ్చి సమసయలను ప్రస్తావించడం, తన ప్రభుత్వ హయాంలో జరిగిన మంచిచెడులను చర్చించడం జరగడం లేదు. ఇది ఓ రకంగా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. అలాంటప్పుడు జీతభత్యాలు తీసుకోరాదు. నిజానికి ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లపై చర్చించాలి. వారికి కోట్లాది రూపాయలు చెల్లించాల్సిన అవసరమేముందో తేల్చాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బుతో వారు సుఖాలు అనుభవిస్తున్నారు. ఇకపోతే ఎ.పి అసెంబ్లీలో జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష నేత హోదా ఇచ్చే అంశం మీద ఆసక్తికర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప సభకు రానని మూర్ఖంగా వాదించడం జగన్‌కే చెల్లింది. 11 సీట్లతో ప్రతిపక్ష హోదా రావాలంటే రాదు. దానికి సభా సంప్రదాయాలు, నియమాలు ఉన్నాయి. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, గతంలో ఎంపిగా పనిచేసిన జగన్ చట్టాల గురించి తెలుసుకోకుండా సభకు రానని చెప్పడం ఎన్నుకున్న ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ప్రతిపక్షహోదా ఉన్న కెసిఆర్ రావడం లేదు..విపక్ష హోదా లేదు కనుక రాను పో అని జగన్ అంటున్నారు. ఇలాంటి నేతలను నమ్ముకుంటే ప్రజలు నట్టేట మునగడం ఖాయం. జగన్‌కి ప్రతిపక్ష హోదా ఇవ్వాలా వద్దా అనేది రాజకీయ నిర్ణయం కాదు. ఈ విషయంలో పార్లమెంటరీ సంప్రదాయాలు ఏం చెబుతున్నాయో పరిశీలించాలి. పార్లమెంటులో లేదా, అసెంబ్లీలో రాజకీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే కొన్ని నిబంధనలు పాటించాలి. రాజకీయ పార్టీగా గుర్తింపు పొందితే, ఆ పార్టీ పార్లమెంటు లేదా అసెంబ్లీ ప్రాంగణంలో కొన్ని వసతులు పొందడానికి వీలుంటుంది. ఇటువంటి గుర్తింపు సభాపతి నుంచి వస్తుంది. ఎన్నికల సంఘం దగ్గర రాజకీయ పార్టీగా నమోదు చేసుకొని ఎన్నికల్లో పోటీ చేస్తాయి రాజకీయ పార్టీలు. అటువంటి పార్టీలకు చట్టసభలో ఒక సీట్ వున్నా అవి పార్లమెంటులో రాజకీయ పార్టీలుగానే కొనసాగుతాయిగానీ సభాధ్యక్షుడి గుర్తింపు వుండదు. సభాధ్యక్షుడి గుర్తింపు పొందితేనే సభా ప్రాంగణంలో కార్యాలయానికి గది కేటాయింపు వంటి వసతుల కల్పనకు అవకాశం ఉంటుంది. స్పీకర్ ఆధ్వర్యంలో పనిచేసే బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశాలకు పిలుపు వస్తుంది. వసతుల కల్పనకు నిబంధనలు వేరుగా ఉంటాయి. దీనికి సంబంధించి పార్లమెంటులో మూడు నిబంధనలు పొందుపరిచారు. వాటినే అసెంబ్లీల్లో పాటిస్తున్నారు. కనీసం పదిశాతం సీట్లు పొందిన వారికే విపక్షపార్టీగా గుర్తింపు దక్కుతుంది. గత పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీకి విపక్షహోదా దక్కలేదు. అది కావాలని ఆ పార్టీ పట్టుబట్టలేదు. ఫలితంగా పది సంవత్సరాలు లోక్‌సభలో ప్రతిపక్ష నేత అన్న వ్యవస్థ లేకుండా గడిచింది. 2014లోనూ, 2019 లోనూ కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పటికీ దానికి పదో వంతు సంఖ్యా బలం లేదు. పదో వంతు సంఖ్యా బలం లేనప్పుడు ప్రతిపక్ష గ్రూప్‌గా గుర్తిస్తారుగాని ప్రతిపక్ష పార్టీగా గుర్తించక పోవటం గతంలో కూడా జరిగింది. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన ఎన్నికల్లో లోక్‌సభలో అతి పెద్ద ప్రతిపక్షంగా ఏ జాతీయ పార్టీ నిలువలేదు.

ప్రాతీయ పార్టీ అయిన తెలుగు దేశానికి ప్రతిపక్ష గ్రూప్ అన్న గుర్తింపు దక్కింది. అయితే చట్టంలో ప్రతిపక్ష నేతగా గుర్తింపు పొందాలంటే పదో వంతు సభ్యులుండాలన్న నిబంధన అన్నది సంప్రదాయంగా వస్తున్న నిబంధన మాత్రమే. 1977లో మొదటిసారి ప్రతిపక్ష నాయకుడు అనే వ్యవస్థ ఏర్పడింది చట్టం ద్వారా. అయితే 1977లో అప్పటి జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టం ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపునకు కనీస సభ్యుల సంఖ్యను సూచించలేదు. సభలో అధికారపార్టీని వ్యతిరేకించే పార్టీలలో ఎక్కువమంది సభ్యులుండే పార్టీనేతను ప్రతిపక్ష నేతగా సభాధ్యక్షులు గుర్తిస్తారని పేర్కొన్నది. సభలో అధికార పక్షాన్ని వ్యతిరేకించే ప్రతిపక్ష పార్టీలు సమాన సంఖ్యా బలం కలిగి వుంటే ఏ పార్టీ నేతను ప్రతిపక్ష నాయకుడుగా గుర్తించాలనేది ఆ యా పార్టీల స్థితిగతుల ఆధారంగా సభాధ్యక్షుడు నిర్ణయిస్తారు. ఆ విధంగా సభాధ్యక్షుడి గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతకు కొన్ని సదుపాయాలు కల్పిస్తారు. సభ లోపల వెలుపలా కూడా. జీత భత్యాలు, వాహనం, సహాయ సిబ్బంది, అధికారిక నివాసం మొదలైనవి వస్తాయి.. ప్రతిపక్ష నేతకు కాబినెట్ మంత్రి హోదా కల్పించటం ఒక సంప్రదాయంగా వస్తున్నది. అయితే ఇక్కడ

ముఖ్యమైన అంశం ఏమిటంటే ఒక పార్టీకి చట్టసభలో గుర్తింపు పొందటానికి అవసరమైన సభ్యులే లేకపోతే, అలాంటి పార్టీ నాయకుడికి ప్రతిపక్ష హోదా ఇచ్చే ప్రసక్తే లేదనేది 2014లో నాటి లోక్‌సభ స్పీకర్ తేల్చేశారు. ఇది రాజకీయపరమైన నిర్ణయం. ఈ వాదన 2014లో తెర మీదకు వచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పదో వంతు సభ్యులు కూడా లేరు. కాంగ్రెస్ పార్టీ దానిమీద ఏమీ రాద్ధాంతం చెయ్యలేదు. సభా కార్యకలాపాలకు దూరంగానూ లేదు. ప్రతిపక్ష నాయకుడిని సంప్రదించవలసిన ప్రతి సందర్భంలోను అప్పుడు కాంగ్రెస్ పార్టీ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌదరిని ప్రభుత్వం సంప్రదించింది. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నియామకాలు చేసే కమిటీలో ప్రతిపక్ష నేత కూడా సభ్యుడు. ఉదాహరణకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి నియామకం.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# జనసేన పార్టీలో అరకు వైసీపీ పార్టీ నుంచి చేరికలు

(అరకులోయ ఉదయం న్యూస్)



జనసేన పార్టీ అధ్యక్షులు . ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడి శివసేంఖర్ జనసేన పార్టీ స్టేట్ మీడియా కొర్డినేటర్ విజయ్ వర్మ అధ్యక్షతన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ సంయుక్త కార్యదర్శి బంగురు రామదాసు ఉమ్మడి విశాఖ జిల్లారూరల్ కార్యదర్శి కోన్నేడి లక్ష్మన్ రావు అద్వరం లో వైసీపీ నాయకులు రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థి సమర్ది రఘునాథ్ నైన సత్తిబాబు అనుచరులు 30 మంది జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీ యొక్క కండువా కప్పి ఆహ్వానం పలికారుఈ యొక్క కార్యక్రమము జనసేన పార్టీ బలోపేతానికి అరకు నియోజకవర్గం లో జనసేన పార్టీ బలపరిచే దిశగా జనసేన లో చేర్పించుకోవడం అనేది జరిగింది. ఆదివాసి గిరిజన ప్రాంతంలో ప్రత్యేకంగా జనసేన పార్టీ అధ్యక్షులు తీసుకుంటున్నటువంటి సర్వతో ప్రతి గ్రామాన్ని మంచినీటి సౌకర్యము ప్రతి గ్రామానికి రోడ్ సౌకర్యము కల్పించుకునే విధంగా జనసేన పార్టీ లో ఉన్న చాలామంది సైనికులు కులాన్ని మతాన్ని కించపరచకుండా వ్యక్తిగత దూషణలకు దిగకుండా మనా ఆదివాసీ హక్కులను ఆదివాసీ గిరిజన చట్టాలను గౌరవించి జనసేన పార్టీని బలోపేతం చేయడానికి ముందుకు వెళ్లాలని జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ సంయుక్త కార్యదర్శి బంగరు రామదాసు కొనేడి లక్ష్మన్ రావు ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ సంయుక్త కార్యదర్శి మాట్లాడటం జరిగింది అదేవిధంగా ఈ మార్చి 14వ తే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం గా జరుపుకుంటున్న పిఠాపురంలో ప్రతి ఒక్క జనసైనికుడు వాలంటరీగా మనము ప్రతి ఒక్కరు వాలంటరీగా జనసేన పార్టీ అధ్యక్షులు12 వ ఆవిర్బావ సభను విజయవంతం చేయాలని వైసీపీ నాయకులు కార్యకర్తలు కూడా జనసేన పార్టీ లో చేరటానికి సిద్దంగా ఉన్నారన్నారు జనసేన పార్టీ నాయకులు సైనికులు పార్టీ బలోపేతానకి దృష్టి ఉంచుకొని కలిసి పని చేయవలసిన బాధ్యత మనపై ఉందన్నారు

# నెరవేరబోతున్న టమోటా రైతుల కళలు

**కనకదిన్నెలో 11 కోట్లతో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు.**

**మార్చి 14న భూమి పూజను నిర్వహించనున్న పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు.**

**తుగ్గలి మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు తిరుపాల్ నాయుడు, వెంకట్రాముడు చౌదరి.**

తుగ్గలి:ఉదయం న్యూస్:



ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులకు గురవుతున్న టమోటా రైతుల కష్టాలు త్వరలోనే తీరనున్నాయి. కూటమి ప్రభుత్వం టమోటా రైతులను కష్టాలను గుర్తించి వారి కలలను నెరవేర్చబోతుందని తుగ్గలి మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు తిరుపాల్ నాయుడు,వెంకటరాముడు చౌదరిలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంగళవారం రోజున వారు మాట్లాడుతూ పత్తికొండ మండలంలోని కనకదిన్నెలో టమాటా పరిశ్రమ ఏర్పాటుతో టమాటా రైతుల ఆశలునెరవేరబోతున్నాయి.దూదెకొండ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 63/3 నందు రెండున్నర ఎకరాల భూమిలో 11 కోట్లతో ప్రాసెసింగ్ యూనిట్ ను నెలకొల్పబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని వారు తెలియజేశారు.ఆ మేరకు ప్రభుత్వం బుధవారం జీవో జారీ చేసిందని,కనకదిన్నెలో ఆహార శుద్ధి సొసైటీ (ఎ.పి.ఎఫ్.పి.ఎస్.) ఆధ్వర్యంలో ఆర్.కె.వి.వై పథకం కింద రూ.8 కోట్లు, ఆపరేషన్ గ్రీన్స్ పథకం నిధులు రూ.3 కోట్లు వెచ్చించి పరిశ్రమను నిర్మించనున్నారని వారు తెలియజేశారు. ఈనెల 14న పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ శ్యాం కుమార్ శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుందని, పత్తికొండ నియోజకవర్గ రైతు సోదరులు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్నటువంటి ఆశయాన్ని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ రైతాంగం యొక్క కోరిక నెరవేర్చడం జరిగిందని వారు తెలియజేశారు.అందువలన పత్తికొండ నియోజకవర్గ ప్రజానీకం,రైతు సోదరులు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షులు వెంకట రాముడు చౌదరి,బొందిమడుగుల నీటి సంఘం అధ్యక్షులు నునుసురాళ్ల రామాంజనేయులు,తెలుగు రైతు తాలూకా అధికార ప్రతినిధి కొత్తూరు చక్రపాణి హర్షం వ్యక్తం చేశారు.

# మధుమేహానికి సెనగల మందు

ఉదయం న్యూస్



సెనగలు... పెళ్ళిళ్ళకూ, పేరంటాలకూ, ఇంట్లో జరిగే ఇతర ఫంక్షన్లకూ చాలామంది ఎక్కువగా వాడే అపరాలు (కాయధాన్యాలు). నల్ల సెనగల్ని నీళ్ళలో నానబెట్టి, ఆ నానబెట్టిన సెనగల్ని పిల్లలకూ, పెద్దలకూ పంచడం ఊళ్ళలో మనం తరచూ చూసే దృశ్యం. అందరికీ అందుబాటులో, చౌకగా దొరికే ఈ నల్ల సెనగలతో తాజాగా మరో ఆరోగ్య ప్రయోజనం కూడా వెలుగులోకి వచ్చింది. భోజనం చేయడాని కన్నా ముందు మొలకెత్తిన సెనగలు తింటే, మధుమేహ వ్యాధి వచ్చే రిస్కును తగ్గించుకోవచ్చని ఓ తాజా అధ్యయనంలో వెల్లడైంది.
మనం సర్వసాధారణంగా వాడే మూడు రకాలైన అపరాల మీద ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐ.ఐ.సి.టి)కి చెందిన శాస్త్రవేత్తల బృందం అధ్యయనం జరిపింది. సెనగలు,పెసలు, అలాగే సెనగ గింజలలో మరో రకమైన కాబూలీ చన్నాలను ఈ బృందం పరిశీలించింది. కార్బోహైడ్రేట్లను జీర్ణం చేసుకోవడాన్ని నియంత్రించడంలో ఆ మూడింటి సామర్థ్యాన్నీ ఒకదానితో మరొకటి పోల్చి చూసింది.
పిండిపదార్థాలతో కూడిన ఆహారం తీసుకున్న తరువాత ఒంట్లోని షుగర్ స్థాయిలను తగ్గించడంలో సెనగలు సమర్థంగా పనిచేస్తున్నాయని ఆ అధ్యయనంలో వెల్లడైంది. దాదాపు 50 గ్రాముల మొలకెత్తిన సెనగలను భోజనానికి ముందు తినడం వల్ల ఈ ఉపయోగం ఉందని వారు తేల్చారు. అలా సెనగల్ని భోజనానికి ముందు తినడం వల్ల రక్తంలోని గ్లూకోజ్ స్థాయికి అది పగ్గం వేస్తుంది. అలా కాకుండా మామూలుగా అయితే, భోజనం చేసిన వెంటనే మనం తీసుకున్న ఆహారంలోని కార్బోహైడ్రేట్ల పుణ్యమా అని ఒంట్లో షుగర్ స్థాయి ఉన్నట్టుండి పెరిగిపోతుందని ఏ.కె. తివారీ అనే శాస్త్రవేత్త నేతృత్వంలోని ఈ బృందం నిర్ధారణ చేసింది.
మధుమేహ వ్యాధిగ్రస్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఏ యే రకాల మొలకెత్తిన ధాన్యాలు అత్యంత ఉపయోగకరమో తెలుసుకోవడం కోసం ఈ అధ్యయనం సాగించారు. "సర్వసాధారణంగా ఈ మొలకెత్తిన ధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని అందరికీ తెలుసు. అయితే, ఒంట్లో చక్కెర స్థాయి పెరిగిపోకుండా చూసేందుకు సెనగలు ప్రత్యేకించి ఉపయోగపడతాయని ఇప్పుడు మా అధ్యయనంలో తేలింది. భోజనానికి ముందు మొలకెత్తిన సెనగలు తింటే, మధుమేహ వ్యాధిగ్రస్థులకు బాగా పనిచేస్తుంది. ఆ వ్యాధి రావడాన్ని జాప్యం చేయడానికీ, కొందరికైతే ఆ వ్యాధే రాకుండా నిరోధించడానికీ సెనగలు ఉపకరిస్తాయి" అని శాస్త్రవేత్తల బృందం పేర్కొంది.
పచ్చి సెనగల్ని నీళ్ళలో నానబెట్టి, మొలకెత్తగానే వాటికి ఏమీ కలుపుకోకుండా అలాగే తినాలని వారు చెబుతున్నారు. వాటిలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి కాబట్టి, వాటిని మన జీర్ణ వ్యవస్థ తొందరగా శోషించుకోలేదు. పైపెచ్చు, త్వరితగతిన జీర్ణక్రియ సాగడాన్ని నిరోధించే దీనిలోని అంశాలు కార్బోహైడ్రేట్లు వేగంగా ఒంట్లో శోషణ కాకుండా చూస్తున్నాయి. దాంతో, సెనగల లాంటివి మధుమేహంతో బాధపడుతున్నవారికీ, బాధపడే అవకాశమున్నవారికీ దివ్యౌషధమనే చెప్పాలి. ఈ తాజా అధ్యయనం ఫలితాలు 'జర్నల్ ఆఫ్ ఫార్మసీ అండ్ బయో - ఎలైట్ సైన్సెస్'లో ప్రచురితమయ్యాయి.

## కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మను చౌదరి డీఈవో శ్రీనివాస్ రెడ్డి, డిపీవో దేవకి,.ఆర్డీవో రామ్మూర్తి, ఎంఈవో పద్మయ్య, ఇన్ఫినెటివ్ విద్యా ఫౌండేషన్ కృష్ణా రెడ్డి, తదితరులుస్కూల్ లో డ్రింకింగ్ వాటర్ మరియు అదనంగా రెండు తరగతి గదులు స్పోర్ట్స్ మెటీరియల్ అవసరముందని మంత్రి దృష్టికి తీసుకొచ్చిన విద్యార్థులు.గ్రామంలో ప్రైవేట్ స్కూల్ బస్సులు బంద్ చేసి ప్రభుత్వ పాఠశాలలో చదివేలా గ్రామాల్లో తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలి మంత్రి పొన్నం ప్రభాకర్.
మీరు కష్టపడి చదువుకుంటే మీకు ఉజ్వల భవిష్యత్ ఉంటుంది
ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలు ఉపయోగించుకోవాలిగ్రామ పెద్దలు, టీచర్లు అందరూ ఉన్నారు బయటి ప్రైవేట్ బస్సులు బంద్ అయితే విద్యార్థులు అంత ఇక్కడే చదివితే క్లాస్ రూం లు డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ, ప్రైవేట్ స్కూల్ లో ఏమున్నాయో అంతకు మించి ఇక్కడ ఏర్పాటు చేస్తాం.
ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామంలో అవగాహన చేయాలిమీ ప్రతిభ ను ఉపయోగించుకొని చొరవ తీసుకొని విద్యార్థులపై శ్రద్ధ పెట్టండిసక్సెస్ ఫుల్ స్కూల్ గా ముందుకు పోతుంది
మా టీచర్లు 30 ఏళ్ల క్రితం చెప్పిన వారి పేర్లు కూడా మేము మర్చిపోలేదు.ఇక్కడ ప్లే గ్రౌండ్ లో అన్ని గేమ్స్ ఉంటాయి, సైన్స్ ల్యాబ్ కంప్యూటర్, రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు చేశాం.

## మహిళా ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి:

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఇంటి పనులతో పాటు ఉద్యోగ బాధ్యతల్లోనూ కీలకపాత్ర పోషిస్తున్న మహిళా ఉద్యోగులు తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.
వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని టిఎన్జీవో భవన్లో మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించారు. ఈ క్యాంపును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ పనులతో పాటు ఉద్యోగ జీవితంలో తీరిక లేకుండా ఉంటారని అన్నారు. కచ్చితంగా వారు ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. జిల్లా యంత్రాంగం తరపున అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళ ఉద్యోగులు కూడా ఈ పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. సుమారు 50 వేలు ఖరీదు చేసే 45 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేకంగా ఉద్యోగుల కోసం ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా కలెక్టర్ బిపి పరీక్ష చేయించుకున్నారు. మహిళా ఉద్యోగులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.

# జొన్నపంటకు మద్దతు ధర కల్పించాలి

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



నంద్యాల జిల్లాలో జొన్న పంటకు గిట్టుబాటు ధర లేక రైతుల నష్టపోతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కే. అచ్చెన్నాయుడు దృష్టికి నంద్యాల జిల్లా ప్రజా ప్రతినిధులు తీసుకువెళ్లారు .మంగళవారం అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడుని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య లు కలిశారు. నంద్యాల జిల్లాలో జొన్న పంట సాగు విస్తీర్ణం విస్తారంగా ఉందని పేర్కొన్నారు. క్వింటా జొన్నలకు రూ. 2400 మాత్రమే చెల్లిస్తున్నారని, రూ.3400 కు మద్దతు ధర పెంచి రైతులను ఆదుకోవాలని వ్యవసాయ మంత్రిని మంత్రులు ఫరూక్,బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోరారు. జొన్న రైతులకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామని, మంత్రులు, ఎమ్మెల్యేల ప్రతిపాదనపై మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చి సానుకూలంగా స్పందించారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ను ఆపాలనీ

**ఈనెల 14న కార్మిక సంఘాలు,రాజకీయ పార్టీలు ఆందోళనను జయప్రదం చేద్దాం: సిపిఐ. ఏఐటియుసి**

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి




ఎమ్మిగనూరు పట్టణంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని ఉక్కు పరిశ్రమకు సొంత గనులు ఏర్పాటు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీల రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈ నెల 14న అన్ని కలెక్టర్ కార్యాలయం ముందు నియోజకవర్గాల కేంద్రాలలో ఆందోళనలు, నిరసనలు చేపట్టాలని కోరుతూ, ఎమ్మిగనూరు ఎఐటియుసి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు యు వీరేష్ అధ్యక్షతన జరిగింది సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునేప్ప ఎమ్మిగనూరు సిపిఐ పట్టణ కార్యదర్శి జీ రంగన్న హాజరై ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ హుక్కు ప్రైవేటీకరణను చెయ్యమని స్పష్టంగా చెప్పడం లేదని ఒకపక్క కేంద్ర మంత్రి కుమారస్వామి విశాఖ ఉక్కును సేయిల్ అప్పగించి ఆదుకుంటామని చెప్తూనే పెద్ద ఎత్తున 4500 మంది కార్మికులను వాలంటరీ రిటైర్మెంట్ కు డబ్బా ఆశ చూపుతున్నారని వారు విమర్శించారు. విశాఖ హుక్కు లాభాల బాటలో రావడానికి పూర్తిస్థాయి సామర్థ్యంతో ఉత్పత్తి జరిగేందుకు ప్రభుత్వమే సొంత గనులు కేటాయించాలని పెండింగ్ లో ఉన్న కార్మికులకు చెల్లించాల్సిన జీతాలు ఇప్పించాలని వారి డిమాండ్ చేశారు ఆత్మ బలిదానాలు ద్వారా 32 మంది అమరుల ఆత్మ అర్పణ తో ఏర్పాటైన విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు ఈనెల 14వ తేదీన జిల్లా వ్యాప్తంగా జరిగే ఆందోళన కార్యక్రమాలో పెద్ద ఎత్తున కార్మిక సంఘాలు, నాయకులు కార్యకర్తలు వామపక్ష పార్టీలు నాయకులు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నియోజవర్గ కార్యదర్శి కే తిమ్మా గురుడు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నరసింహారెడ్డి,విజయేంద్ర, ఏఐటియుసి నాయకులు నాయకులు సుంకన్న,రాజు మధు,నరసింహులు,నారాయణ, నరసప్ప తదితరులు పాల్గొన్నారు

# ఆహోబిలంలో బ్రహ్మోత్సవాలు

ఉదయం న్యూస్ అహోబిలం




మార్చి 12 బుధవారం ఆహోబిలం శ్రీ నరసింహస్వామి కల్యాణం సందర్భంగా... పాల్గుణ శుద్ధ పంచమి నుండి పౌర్ణమి వరకు ఆహోబిలంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారికి కళ్యాణోత్సవం ఎంతో వేడుకగా నిర్వహిస్తారు. ఎక్కడైనా భగవంతుడి కళ్యాణం జరిగితే భక్తులే భగవంతుడి వద్దకు వెళుతుంటారు. కానీ నా పెళ్ళికి రండి అంటూ దైవమే భక్తుల వద్దకు వెళ్లే సందర్భం మాత్రం ఒకే ఒక్కచోట ఉంటుంది. అది అహోబిల లక్ష్మీనరసింహ స్వామికే ప్రత్యేకం. అహోబిలం క్షేత్రంలో కొలువైన జ్వాలా నరసింహస్వామి. ప్రహ్లాదవరద స్వాములు పల్లకిలో కొలువై గ్రామాలకు వెళ్లి భక్తులకు తమ దర్శన భాగ్యం కల్పిస్తుంటారు. ఈ ప్రత్యేకమైన వరాన్ని కర్నూలు జిల్లాలోని 33 గ్రామాల ప్రజలు అందుకుంటున్నారు. ఇందులో భాగంగానే పార్వేట పేరిట ఆలయాన్ని, ఆప్తులను విడిచి భక్తుల చెంతకు పయనమవుతారు స్వామి. పరి అంటే గుర్రం. గుర్రంపై వేటాడడాన్ని పార్వేట అంటారు. ఈ సంప్రదాయం చాలా వైష్ణవ క్షేత్రాల్లో ఉంటుంది. ఇది ఒక్కరోజు మాత్రమే కొనసాగుతుంది. కానీ అహోబిలంలో మాత్రం ఈ ఉత్సవం పేరిట ఏకంగా 45 రోజుల పాటు స్వామిని ప్రజల మధ్యనే ఉంచుతారు. ఎగువ అహోబిలంలోని జ్వాలా నరసింహ స్వామి, దిగువ అహోబిలంలో ఉన్న ప్రహ్లాద వరద స్వామి ఇద్దరినీ ఒకే పల్లకిలో ఉంచి ఈ ఉత్సవాన్ని జరపడం అనవాయితీ. ఈ కార్యక్రమానికి ముందు 45 రోజుల పాటు స్వామివార్లకు సరిపడా ఆహారాన్ని అందించే "అన్న కూటోత్సవం" నిర్వహిస్తారు.ఆ తర్వాత దాదాపు 45 రోజులపాటు ప్రజల మధ్యనే రాత్రనక, పగలనక గడుపుతూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, తన కల్యాణోత్సవానికి రమ్మని భక్తులను ఆహ్వానిస్తారు స్వామి. కార్యక్రమం పూర్తి చేసుకుని అలసి సొలసి అహోబిలం చేరిన స్వామివార్లకు బడలిక తొలగేలా పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం 81 కలశాలతో తిరుమంజనం నిర్వహిస్తారు. తర్వాత పాల్గుణ శుద్ధ పంచమినుంచి పౌర్ణమి వరకు స్వామివార్లకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. కులమతాలకు అతీతంగా స్వామి ఉత్సవాలు జరుగుతాయి. స్వామి పరిణయమాడిన చెంచులక్ష్మిని స్థానిక చెంచులు తమ ఆడపడుచుగా భావిస్తారు. నరసింహ స్వామిని ఓబులేసుగా పిలుస్తారు. పార్వేట ఉత్సవాల్లో వీరే ముందుడి పల్లకిని ఆహ్వానించి, నడిపిస్తారు. స్వామి తమ గ్రామానికి వచ్చిన రోజునే సంక్రాంతిగా భావించి పండగ చేసుకుంటారు.శ్రీవైష్ణవ సాంప్రదాయంలో పరమ పవిత్రంగా భావించే 108 దివ్యక్షేత్రాలలో ఒకటి అహోబిల నవనారసింహ క్షేత్రం. నల్లమల అడవులలో ఉన్న ఈ క్షేత్రం భక్తి ప్రపత్తులకేకాదు ప్రకృతి రామణీయతకు కూడా ఆలవాలం. ఈ క్షేత్రం గురించి బ్రహ్మాండ పురాణంలో సమగ్రంగా వివరించారు.రాక్షస రాజైన హిరణ్యకశిపుని రాజ్యం ఇది. తన భక్తుడైన ప్రహ్లాదుడిని కాపాడడానికి హరి స్తంభంనుండి నరసింహుని రూపంలో వెలువడి హిరణ్యకశిపుని వధించింది ఇక్కడే. నరసింహస్వామి ఆవిర్భవించి హిరణ్యకశిపుని తన గోళ్ళతో చీల్చి చంపినప్పుడు ఆయన బలాన్ని, శక్తిని దేవతలు అహో బలం.. ఆహో బలం.. అని ప్రశంసించారు గనుక ఈ స్థలానికి వారు కీర్తించినట్లు అహోబలం అని పేరు వచ్చింది. ఎగువ అహోబిలంలో ప్రహ్లాదుని తపస్సుకి మెచ్చి నరసింహస్వామి బిలంలో స్వయంభువుగా వెలిశాడు గనుక అహో బిలం అన్నారు. ఈ క్షేత్రంలో స్వామి తొమ్మిది ప్రదేశాలలో తొమ్మిది రూపాలలో ఆవిర్భవించారు. అందుచేతనే ఈ క్షేత్రం నవ నారసింహ క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది.బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే స్వామివారి కల్యాణం తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు అహోబిలం చేరుకుంటారు. కల్యాణోత్సవాల్లో మెరిసిపోతున్న స్వామి అమ్మవార్లను చూసి భక్తులు పరవశులవుతారు.

# మీ లివర్ ఆరోగ్యాన్ని కాపాడతాయి..!



మనం గుండె, కిడ్నీ ఆరోగ్యంపై పెట్టిన శ్రద్ధ.. లివర్ ఆరోగ్యంపై అంతగా పెట్టం. లివర్ మన శరీరంలో ఎంతో ముఖ్యమైన అవయవం. లివర్.. మన శరీరంలో రెస్ట్ లేకుండా పనిచేస్తూనే ఉంటుంది. ఒకే సమయంలో ఎన్నెన్నో పనులను నిర్వహిస్తుంటుంది. కణజాలాలు, కండరాలు పనిచేయటానికి అవసరమైన శక్తిని అందించే గ్లూకోజు మోతాదులను నియంత్రణలో ఉండటంలో లివర్ కీలక పాత్ర పోషిస్తుంది. రక్తంలో గ్లూకోజు ఎక్కువగా ఉన్నప్పుడు దాన్ని గ్రహించి, తనలో స్టోర్ చేసుకుంటుంది. ఎప్పుడైనా గ్లూకోజు మోతాదులు పడిపోయినప్పుడు వెంటనే విడుదల చేస్తుంది. విటమిన్ ఎ, విటమిన్ డి, విటమిన్ బి12 వంటి పోషకాలను పెద్దమొత్తంలో నిల్వ చేసుకుంటుంది. తినే ఆహారం, వేసుకునే మందుల వాటిల్లో ఉండే విషతుల్యాలనూ కాలేయం ఎప్పటికప్పుడు ఫిల్టర్ చేస్తుంది. మనదేశంలో ఏటా 3 లక్షల మంది లివర్ సమస్యల కారణంగా మరణిస్తున్నారు నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ లివర్‌ను ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. ఎలాంటి పండ్లు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.



గ్రేప్ ఫ్రూట్.. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, గ్రేప్ ఫ్రూట్‌లో నారింగిన్, నరింగెనిన్ వంటి యాంటీఆక్సిడెంట్‌లు ఉంటాయి. ఇవి శరీరంలో ఫ్రీరాడికల్స్ నుంచి లివర్ కణాలను రక్షిస్తాయి, బ్యాక్టీరియా నుంచి లివర్‌ను రక్షిస్తాయి. ఫ్యాటీ లివర్ కారణంగా.. లివర్‌కు కలిగే నష్టాన్ని సరిచేయడానికి గ్రేప్ ఫ్రూట్ తోడ్పడుతుంది.





యాపిల్.. రోజుకొక ఒక యాపిల్ తింటే.. లివర్ సమస్యలను దూరం చేసుకోవచ్చు. యాపిల్స్‌లో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది లివర్‌ను డిటాక్స్ చేస్తుంది, తద్వారా లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. యాపిల్‌లోని ఫైబర్.. లివర్ ఫ్యాట్‌ను కూడా తగ్గించడానికి తోడ్పడుతుంది. యాపిల్స్ జీర్ణక్రియ, మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.



అవకాడో.. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఈ కొవ్వులు ఒక కవచంగా పనిచేసి, సంభావ్య నష్టం నుంచి లివర్‌ను రక్షిస్తాయి. మీ డైట్‌లో అవకాడోలో చేర్చుకుంటే.. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆస్టియోపోరోసిస్ ముప్పును నివారిస్తుంది.



బెర్రీస్.. స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీస్, బ్లాక్బెర్రీస్‌లు యాంటీఆక్సిడెంట్లు నిండి ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. హైపర్‌టెన్షన్, కొలెస్ట్రాల్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. బొప్పాయి.. బొప్పాయిలో విటమిన్లు, ఎంజైమ్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండె, జీర్ణక్రియ, రోగనిరోధక వ్యవస్థకు మేలు చేస్తాయి. జీర్ణక్రియకు సహాయం చేయడం ద్వారా, బొప్పాయి లివర్‌పై పనిభారాన్ని తగ్గిస్తుంది. లివర్ మరింత సమర్థవంతంగా పనిచేయాడానికి సహాయపడుతుంది.

బ్లూబెర్రీస్.. బ్లూబెర్రీస్.. యాంటీఆక్సిడెంట్ల పవర్‌హౌస్. ఈ యాంటీఆక్సిడెంట్లు..లివర్ మంట, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి కీలకు పాత్ర పోషిస్తాయి. బ్లూబెర్రీస్ లివర్ ఫైబ్రోసిస్, ఫ్యాటీ లివర్‌ను కంట్రోల్‌లో ఉంచుతుందని పబ్‌మెడ్ సెంట్రల్‌లో ప్రచురించిన 2019 అధ్యయనంలో స్పష్టమైంది. ఇది లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.

కివీ.. కివీ రోగనిరోధక శక్తిని మెరుగుపరచడమే కాదు.. లివర్ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. దీనిలో అధికంగా ఉండే.. మినరల్స్, విటమిన్లు.. లివర్ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఇందులో ఫ్యాటీ లివర్ వ్యాధులను ఎఫెక్టివ్‌గా నిరోధించే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి.

సిట్రస్ పండ్లు.. నారింజ, నిమ్మకాయలు, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. సిట్రస్ పండ్లలోని పోషకాలు లివర్ ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, లివర్‌ను డిటాక్స్ చేస్తుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# ఈ డ్రింక్స్ తాగితే.. కళ్లు బాగా కనిపిస్తాయ్..!

సర్వేంద్రియానం నయనం ప్రధానం' అని పెద్దలు అంటుంటారు. కళ్లు మూసుకుని నడిస్తే.. పట్టుమని పది అడుగులు కూడా వేయలేం. నం ఏ పని చేయాలన్నా చూపు చాలా కీలకం. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, కాలుష్యం, ఆహారపు అలవాట్లు, డిజిటల్‌స్ట్రీన్ల వాడకం ఎక్కువ అవ్వడం వంటి కారణాల వల్ల కంటికి అనేక చిక్కులు వస్తున్నాయి. చాలామందికి కంటి చూపు క్షీణిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని రక్షించడానికి, కంటి చూపును ప్రోత్సహించడానికి పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. మీ కంటి చూపును మెరుగుపరిచే.. హెల్తీ డ్రింక్స్‌గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం.

ఏబీసీ జ్యూస్.. ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్‌లతో చేసింది కనుక దీనికి 'ఏబీసీ' జ్యూస్‌అని పేరు. ఈ మూడింటినీ సమపాళ్లలో తీసుకొని ఒక గ్లాసు ప్రతిరోజూ ఉదయాన్నే తీసుకోవాలి. క్యారెట్‌లో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది, ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది, విటమిన్ ఏ మొత్తం కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరమైన పోషకం. బీట్‌రూట్‌లో లుటిన్, జియాక్సంతిన్ ఉంటాయి. ఈ పోషకాలు మాక్యులర్, రెటీనా ఆరోగ్యానికి తోడ్పడతాయి. యాపిల్స్‌లో బయోఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగుపరుస్తాయి.





పాలకూర, కాలే, బ్రకోలీ.. పాలకూర, కాలే, బ్రకోలీలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌నుంచి కంటిని రక్షిస్తాయి, అంతేకాదు, కంటి ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. ఈ జ్యూస్‌లోని లుటీన్, జియాక్సంతిన్‌లు రెటీనాకు హాని కలిగించే.. బ్లూ లైట్‌నుంచి కంటిని రక్షిస్తాయి. పాలకూర, కాలే, బ్రకోలీతో చేసిన జ్యూస్‌తరచూ తాగితే.. మీ కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

బెర్రీ స్మూతీ.. బెర్రీ స్మూతీ హెల్తీనే కాదు.. టేస్టీగా కూడా ఉంటుంది. బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అవి శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడటానికి సహాయపడతాయి, కంటిని ఫ్రీరాడికల్స్‌నుంచి రక్షిస్తాయి. వయస్సుతో, కంటిలోని అనేక భాగాలు క్షీణిస్తాయి. కానీ బెర్రీలు ఈ ప్రక్రియను నెమ్మదిస్తాయి, కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. రకరకాల బెర్రీలతో స్మూతీ తయారు చేసుకుని ఎంజాయ్‌చేయండి.



ఆరెంజ్ జ్యూస్.. ఆరెంజ్‌జ్యూస్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కంటిలోని రక్తనాళాలను బలంగా, స్థిరంగా ఉంచుతుంది. విటమిన్‌సి కంటిశుక్లం ఏర్పడే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆరెంజ్‌లో ఫోలేట్‌ఉంటుంది.. ఇది కడుపులో బిడ్డ దృష్టి అభివృద్ధి సమయంలో తోడ్పడుతుంది. గర్భిణులు రోజు ఉదయం పూట ఆరెంజ్‌జ్యూస్‌తాగాలని నిపుణులు సూచిస్తున్నారు.

కొబ్బరి నీళ్లు.. కొబ్బరి నీళ్లలో విటమిన్ సీ, మినరల్స్‌తో పాటు అమైనా యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కంటి రక్షిత కణజాలాలను మెరుగుపరచడానికి సహాయపడతాయి. కొబ్బరి నీళ్లు రోజూ తాగితే.. రక్తనాళాలు, ఆప్టిక్ నరాలకు మంచి జరుగుతుంది.

నిమ్మరసం నీళ్లు.. లెమన్ జ్యూస్‌లోని ల్యూటిన్, జియాంత్సంతిన్ ఎక్కువ పాళ్లలో ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీ కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి రోజూ నిమ్మరసం నీళ్లు తాగండి.

# పిల్లలు మలబద్ధకంతో బాధపడుతుంటే..



పెద్దవాళ్లలోనే కాదు.. పిల్లల్లోనూ మలబద్ధకం సమస్య ఇబ్బంది పెడుతుంది. ఈ జనరేషన్ పిల్లల్లో డిజిటల్ స్క్రీన్‌లు వాడకం ఎక్కువ అవ్వడం, శారీరక శ్రమ తగ్గిపోవడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం వంటి కారణాల వల్ల చిన్నారులలోనూ మలబద్ధకం సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. మీ చిన్నారు.. టాయిలెట్‌లో ఎక్కువసేపు కూర్చుంటే, మలం విసర్జించడంలో ఇబ్బంది పడుతుంటే.. వారు మలబద్ధకంతో బాధపడుతున్నట్లు అర్థం. పిల్లలలో వారానికి మూడు లేదా అంతకంటే తక్కువ ప్రేగు కదలికలు ఉంటే మలబద్ధకంతో బాధపడుతున్నారని గుర్తించాలి. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే.. చిన్నారులలో మలబద్ధకం సమస్యను సులభంగా పరిష్కరించవచ్చని నిపుణులు చెబుతున్నారు.



డైటరీ ఫైబర్ పెంచండి.. మలబద్ధకం సమస్యకు చెక్ పెట్టడానికి డైటరీ ఫైబర్ ప్రభావవంతంగా పనిచేస్తాయి. మీ చిన్నారి డైట్‌లో డైట్‌రీ ఫైబర్ పుష్కలంగా ఉండే.. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు చేర్చండి. ఫైబర్ పేగు కదలికలను మెరుగుపరుస్తుంది, స్టూల్ మూవ్‌మెంట్‌ను సులభతరం చేస్తుంది. యాపిల్స్, బేరి, జామకాయ వంటి ఫైబర్-రిచ్ స్నాక్స్ ఇవ్వండి. పిల్లలు స్మూతీలను చాలా ఇష్టంగా తాగుతుంటారు. మీ చిన్నారికి ఫైబర్ రిచ్ స్మూతీలను ఇవ్వొచ్చు. అరటిపండ్లు, స్ట్రాబెర్రీలు, పెరుగు, చియా సీడ్స్ వేసి టేస్టీ.. టేస్టీ స్మూతీ రెడీ చేసి వారికి ఇవ్వండి.



హైడ్రేట్‌గా ఉంచండి.. సరిపడా నీళ్లు తాగకపోయినా.. మలబద్ధకం సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. మీ చిన్నారి సరిపడా నీళ్లు తాగుతున్నాడో లేదో చూసుకోండి. రోజుకు కనీసం 6 కప్పుల నీళ్లు తాగేలా చూసుకోండి. శరీరం హైడ్రేట్‌గా ఉంటే.. స్టూల్ మృదువుగా అవుతుంది, దీంతో స్టూల్ మూవ్‌మెంట్ సులభంగా జరుగుతుంది. వారిని హైడ్రేట్‌గా ఉంచడానికి.. ఫ్రెష్ ఫ్రూట్ జ్యూస్‌లు, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఇవ్వొచ్చు.



ప్రోబయోటిక్స్ చేర్చండి.. ప్రోబయోటిక్స్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి, గట్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీ పిల్లలు మలబద్ధకంతో బాధపడుతుంటే.. ఆహారంలో ప్రోబయోటిక్స్ ఎక్కువగా ఉండే పెరుగు, మజ్జిగ, యోగర్ట్ ఎక్కువగా ఇవ్వండి. ప్రొబయోటిక్స్ పేగులలో మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి, ఇవి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి.

రెగ్యూలర్ టాయిలెట్ రొటీన్‌ను అలవాటు చేయండి.. మీ చిన్నారికి.. రెగ్యూలర్ టాయిలెట్ రొటీన్‌ను అలవాటు చేయండి. ప్రతి రోజు ఒకే సమయంలో టాయిలెట్‌ని ఉపయోగించేలా చేయండి. మీ బిడ్డను రోజుకు కనీసం రెండుసార్లు 10 నిమిషాల పాటు టాయిలెట్‌లో కూర్చోబెట్టండి. వారు టాయిలెట్ సీటు వద్దకు ఫోన్‌లు, ఇతర ఆట బొమ్మలు తీసుకువెళ్లకుండా చూసుకోండి. ఈ రొటీన్ ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది.

గోరువెచ్చని నీరు తాగించండి.. ప్రతి రోజూ ఉదయం, మీ పిల్లలకు ఒక గ్లాసు గోరువెచ్చని నీరు ఇవ్వండి. అలాగే రాత్రిపూట 4 నానబెట్టిన ఎండు ద్రాక్ష ఇవ్వండి. వాళ్లు నిద్రపోయే ముందు ఆవు పాలలో నెయ్యి వేసి తాగించండి. . మలబద్ధకం కారణంగా వాళ్లు గ్యాస్, కడుపు ఉబ్బరంతో బాధపడుతుంటే.. కడుపుపై ఇంగువ రాయండి. మీ చిన్నారి మలబద్ధకంతో బాధపడుతుంటే.. పచ్చి, వేయించిన ఆహారానికి బదులుగా.. ఉడికించిన ఆహారం ఇవ్వడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. ఉడికించిన ఆహారం త్వరాగ జీర్ణం అవుతాయి. వారి ఆహారంలో చక్కెర పరిమాణం తగ్గించండి. జంక్, ప్రాసెస్ చేసిన ఆహారానికి దూరంగా ఉంచండి.

# పిల్లలకు గాయాలైతే.. ఇంట్లోనే ట్రీట్మెంట్...



పిల్లలు ఆడుతు న్నప్పుడు, గెంతుతున్నప్పుడు పడిపోతూ ఉంటారు, దీంతో వాళ్లకు గాయాలు అవుతూ ఉంటాయి. ఇంట్లోనే పిల్లల గాయాలకు ఎలా ట్రీట్మెంట్ చేయాలో ఈ స్టోరీలో చూద్దాం.

పిల్లలన్నాక అల్లరి చేయడం కామన్.. ఆ అల్లరిలో దెబ్బలు తగిలించుకోవడమూ మామూలే. అంతేకాదు, , సైకిల్ తొక్కేప్పుడు, పరిగెడుతున్నప్పుడు, గెంతుతున్నప్పుడూ కిందపడి దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు. దీంతో దెబ్బలు తగిలి రక్తకారడం, చర్మం కొట్టుకపోవడం, కందిపోవటం, చర్మం గీసుకుపోవటం చూస్తునే ఉంటాం. మరీ పెద్ద గాయాలేత్తై.. డాక్టర్ దగ్గరకు కచ్చితంగా తీసుకువెళ్లాలి. చిన్నగాయాలకు ఇంట్లోనే ట్రీట్మెంట్ చేయవచ్చు. పిల్లలకు గాయాలైనప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలాంటి చికిత్స అందించాలో ఈ స్టోరీలో చూద్దాం. పిల్లలకు తగిలిన గాయం తగిలే ముందు.. చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. . లేకపోతే చేతులకు ఉన్న సూక్ష్మక్రిములు గాయానికి అంటుకుని.. ఇన్ఫెక్షన్ అయ్యే ప్రమాదం ఉంది.

గాయం నుంచి రక్తం కారటం ఆగకపోతే.. కాటన్‌తో అదిమి పట్టాలి. నెమ్మదిగా రక్తం కారటం ఆగుతుంది. చాలామంది గాయాన్ని శుభ్రం చేయకుండానే, దానిపై హైడ్రోజన్ పెరాక్సైడ్ గానీ స్పిరిట్ గానీ వేస్తూ ఉంటారు. ఇలా చేస్తే.. గాయం త్వరగా మానదు. గాయం నుంచి రక్తం కారటం ఆగిన తర్వాత.. శుభ్రమైన నీటితో కడగాలి. ఆ తర్వాత.. హైడ్రోజన్ పెరాక్సైడ్ గానీ స్పిరిట్ వేసి, యాంటీబయాటిక్ క్రీమ్ రాయాలి. ఆ తర్వాత.. గాయాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. ఆ తర్వాత.. ఇన్‌ఫెక్షన్ తలెత్తకుండా చేస్తుంది. గాయం మీద బ్యాండేజీ గుడ్డతో కట్టు కట్టాలి. బ్యాండేజీని రోజూ మార్చి, కొత్తది కట్టాలి. ప్రతిసారీ గాయాన్ని శుభ్రం చేసి యాంటీబయాటిక్ క్రీమ్ రాయాలి.



చెక్కు కట్టేంతవరకూ గాయం మీద నేరుగా కొబ్బరి నూనె వంటివేవీ రాయొద్దు. చెక్కు కట్టిన తర్వాత అక్కడ దురద పెడుతుంటుంది. దీంతో గోకటానికి, చెక్కును తీయటానికి పిల్లలు ప్రయత్నిస్తుంటారు. ఇలాంటి పనులు చేయకుండా చూసుకోవాలి.



గాయం మరీ పెద్దగా, లోతుగా అయినట్టయితే డాక్టర్‌ను సంప్రదించటం మంచిది. ఎందుకంటే కొన్నిసార్లు కుట్లు వేయాల్సి రావొచ్చు. యాంటీబయాటిక్ మాత్రలు అవసరపడొచ్చు. చాలాసార్లు.. పిల్లలకు గాయాలు అయినప్పుడు చర్మం కందిపోయి నల్లగా, నీలంగా మారుతుంది. అలాంటి సందర్భాల్లో కందిన ప్రాంతంలో ఐస్ ప్యాక్ పెట్టాలి. ఐస్ ముక్కలను న్యాప్‌కిన్ లేదా తువ్వాలులో చుట్టి కందిన చోట 15-20 నిమిషాల సేపు పెట్టి ఉంచాలి. గాయం తగిలని రోజు.. నాలుగైదు సార్లు ఇలా చేస్తే వాపు తగ్గుతుంది. నొప్పి కూడా తగ్గిస్తుంది. గాయం అయిన మరుసటి రోజు.. వేడి నీళ్లతో కాపడం పెట్టండి. ఇలా చేస్తే.. చర్మం నార్మల్ అవుతుంది.

# పిల్లలు మాట వినకపోతే..



కొన్నిసార్లు పిలల్లు మాట వినరు. అలాంటప్పుడు వారిని తిట్టడం కొట్టడం లాంటివి చేయకుండా కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి. ఇలాంటి వాటి వల్ల పిల్లలు చాలా వరకూ మీ మాట వింటారు. పిల్లలు మన మాట వినాలంటే మనకి కొద్దిగా ఓపిక అవసరం. వారు మాట వినకపోతే కోపం రావడం సహజం. అయితే, దానిని పిల్లలపై రుద్దకూడదు. దీంతో వారు ఇంకా మొండిగా మారే అవకాశం ఉంది. కళ్ళు చూస్తూ.. పిల్లలకి ఏదైనా చెబుతున్నప్పుడు వారి కళ్ళు చూస్తూ మాట్లాడాలి. అలా చేస్తేనే వారికి అది ఇంపార్టెన్స్ అని అర్థమవుతుంది. వారిని చక్కగా పిలవండి. ఎంత ప్రేమగా పిలిస్తే వారు మీ దగ్గరికి వస్తారు. అంతేకానీ, కోపంగా పిలవకూడదు. అలా చేయొద్దు, ఇలా చేయొద్దు అని ఆంక్షలు పెట్టే బదులు.. వారికి అలా చేస్తే ఏమవుతుందో సర్ది చెప్పాలి. అప్పుడు వారు మీ మాట వింటారు. ఏదైనా ఎంచుకునేటప్పుడు వారికి అవకాశం ఇవ్వాలి. వారికి ఛాన్స్ ఇవ్వండి. ఏది కావాలో అది తీసుకోమని చెప్పండి. దీంతో వారికి కూడా ఛాన్స్ ఇచ్చారని అర్థమవుతుంది.

మెచ్చుకోవడం.. అదే విధంగా వారు ఏదైనా పనిచేసినప్పుడు వారిని మెచ్చుకోండి. దీని వల్ల వారికి ఓ రకమైన ఎంకరేజింగ్ ఉండి వారు మరిన్ని మంచి పనులు చేసేందుకు హెల్ప్ చేస్తాయి.

అప్పుడప్పుడు కోపం.. అదే విధంగా వారు మరి మొండిగా ఉన్నప్పుడు చిన్న చిన్న శిక్షలు వేయాలి. దీంతో వారికి శారీరకంగా, మానసికంగా ఉండొద్దు. అవి కూడా వారికి ఏదో యాక్టివిటీగా ఉండాలి. బొమ్మలు గీయడం లాంటివి చెప్పాలి.

మీరు కూడా అలానే.. వారు సరిగ్గా ఉండాలంటే ముందుగా మీ ప్రవర్తన సరిగ్గా ఉండాలి. ఎందుకంటే వారే మీకు రోల్ మోడల్స్ కాబట్టి. అందుకే వారికి మీరు ఏమైనా చెప్పినప్పుడు వాటిని మీరు ఫాలో అవ్వడం నేర్చుకోండి. కచ్చితంగా వారు కూడా మిమ్మల్ని చూసి నేర్చుకుంటారు.

కారణాలు తెలుసుకోవడం.. వారు మాట వినకపోతే కారణం ఏంటో కనుక్కుని వాటిని పరిష్కరించే ప్రయత్నం చేయాలి. ఈ టిప్స్ ఫాలో అయితే వారు కచ్చితంగా మీ మాట వింటారు. ఇలా మెల్లిగా ఒక్కొక్కటి చెప్పి వారు మీ మాట వినేలా చేయండి. అంతేకానీ, కోప్పడి, చిరాకు పడితే వారు ఇంకా మొండిగా మారతారు. కోప్పడొద్దు. నెమ్మదిగా వారికి అర్థమయ్యేలా చెప్పండి. ఏదైనా బాగా చేస్తే మెచ్చుకోవడం, గిఫ్ట్ ఇవ్వడం వంటివి చేయండి. ఇతరుల ముందు అస్సలు వారిని తక్కువగా చేసి మాట్లాడడం వేరేవారితో పోల్చడం చేయొద్దు.

# బ్యాంకుల్లో డబ్బులు దాచుకుంటున్నారా?



బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరిగిపోయింది. ఆకర్షణీయ స్థాయిలో వడ్డీ రేట్లు వస్తుండటం దీనికి కారణంగా చెప్పొచ్చు. ఆర్‌బీఐ కిందటేడాది మార్చి నుంచి వరుసగా రెపో రేట్లను పెంచుకుంటూ పోతున్న వేళ బ్యాంకులు.. లపై మంచి వడ్డీ అందిస్తున్నాయి. అయితే ఇప్పుడు ఏ బ్యాంకులో ఎఫ్‌డీ వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.ప్రజలకు ఇన్వెస్ట్‌మెంట్లపై మనసు మళ్లింది. ముఖ్యంగా కరోనా తర్వాతి కాలంలో ప్రజల్లో ధోరణి మారింది. ఇక పొదుపులో స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్లు వంటివి ఉన్నప్పటికీ.. వీటిల్లో రిస్క్ ఉంటుందని చెప్పొచ్చు. అందుకే బ్యాంకుల్లో చేసే వారి సంఖ్య పెరిగింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ గత సంవత్సరం నుంచి వరుసగా రెపో రేట్లను పెంచుకుంటూ పోయింది. ఈ క్రమంలోనే 250 బేసిస్ పాయింట్లు పెంచి 4 శాతం నుంచి 6.50 శాతానికి చేర్చింది. ఇక ఫిక్స్‌డ్ డిపాజిట్లు.. కేవలం సీనియర్ సిటజెన్లకు మాత్రమే కాదు.. ఎవరికైనా నిర్దిష్ట కాల వ్యవధిలో మంచి రాబడి రావాలనుకుంటే వీటిని ఎంచుకోవచ్చు.

అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే ముందు వడ్డీ రేట్లను పోల్చుకోవాలి. ఏ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ వస్తుందో చూడాలి. ఒక్కో బ్యాంకులో వడ్డీ రేట్లు ఒక్కోలా ఉంటాయి. ఇంకా టెన్యూర్లను బట్టి మారుతుంటాయి. అయితే రూ. కోటి లోపు డిపాజిట్లపై వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఎలా ఉన్నాయో మనం ఇప్పుడు చూద్దాం. 6 నెలల నుంచి ఏడాది లోపు టెన్యూర్ ఉన్న డిపాజిట్లపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 5.25 శాతం నుంచి 5.75 శాతం వడ్డీ వస్తుంది. అదే ఏడాది నుంచి రెండేళ్ల టెన్యూర్ ఉన్న డిపాజిట్లపై 6.80- 7.10 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. రెండేళ్ల నుంచి మూడేళ్ల డిపాజిట్లపై 7 శాతం వడ్డీ వస్తోంది. ఇక ఐదేళ్లు పైబడిన డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఇస్తోంది. ఐసీఐసీఐ బ్యాంకులో చూస్తే వడ్డీ రేట్లు 6 నెలల నుంచి ఏడాది లోపు డిపాజిట్లపై మాత్రం 4.75 శాతం నుంచి 6 శాతం వడ్డీ వస్తోంది. ఏడాది నుంచి రెండేళ్ల వ్యవధి డిపాజిట్లపై 6.70 శాతం నుంచి 7.10 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల డిపాజిట్లపై 7-7.10 శాతం వడ్డీ ఇస్తోంది. ఐదేళ్ల కంటే ఎక్కువ టెన్యూర్ డిపాజట్లపై ఐసీఐసీఐ బ్యాంక్.. 6.9 శాతం నుంచి 7 శాతం వరకు ఇస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 6 నెలల నుంచి ఏడాది టెన్యూర్ ఉన్న లపై 4.50 శాతం నుంచి 6 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సంవత్సరం నుంచి 2 ఏళ్ల కాల పరిమితి ఉన్న డిపాజిట్స్‌పై మాత్రం 6.60 శాతం నుంచి 7.10 శాతం వడ్డీ ఇస్తోంది. ఇక 2 సంవత్సరాల నుంచి మూడేళ్ల వ్యవధి ఉన్న డిపాజిట్లపై 7-7.15 శాతం ఇస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఏడాది లోపు టెన్యూర్ ఉన్న డిపాజిట్లు చేసే వారికి 6 నుంచి 6.25 శాతం వడ్డీ వస్తోంది. ఏడాది నుంచి రెండేళ్లపై 6.75 శాతం నుంచి 7.25 శాతం వడ్డీ వస్తోంది. ఇక రెండేళ్ల నుంచి మూడేళ్ల వ్యవధి డిపాజిట్లపై 6.80-7 శాతం వడ్డీ వస్తోంది. ఐదేళ్లు పైబడిన టెన్యూర్డ్ డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

# దిగ్గజ బ్యాంక్ గుడ్‌న్యూస్..



దేశంలో 85 ఏళ్ల చరిత్ర కలిగిన దిగ్గజ బ్యాంక్ తమ కస్టమర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. రూ.2 కోట్ల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు తెలిపింది. అందులో ఆ స్పెషల్ స్కీమ్ వడ్డీ రేటు పెంచింది. కొత్త రేట్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. 5 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రైవేట్ రంగ బ్యాంకు జమ్మూ కాశ్మీర్ బ్యాంకు తమ కస్టమర్లకు శుభవార్త అందించింది. రూ. 2 కోట్ల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు ప్రకటించింది. అందులో 555 రోజుల స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ వడ్డీ రేట్లను 40 బెసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు తెలిపింది. ఈ సవరించిన వడ్డీ రేట్లు నవంబర్ 11, 2023 నుంచి అమల్లోకి వచ్చాయని బ్యాంకు తెలిపింది. ఈ బ్యాంకు 1938 వ సంవత్సరంలో ప్రారంభమైంది.

555 రోజుల స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్..
జమ్మూకశ్మీర్ బ్యాంకు తమ కస్టమర్ల కోసం 555 రోజుల స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ అందిస్తోంది. తాజాగా ఈ స్పెషల్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లను 40 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం డొమెస్టిక్, ఎన్ఆర్ఈ, ఎన్ఆర్ఓ కస్టమర్లకు 7.10 శాతంగా ఉన్న వడ్డీ రేట్లను 7.50 శాతానికి పెంచింది. అలాగే సీనియర్ సిటిజన్లకు 8 శాతం వడ్డీ రేట్లను అందిస్తోంది. జమ్మూకశ్మీర్ లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు.. 7 రోజుల నుంచి 45 రోజుల వరకు టెన్యూర్ కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.46 రోజుల నుంచి 90 రోజుల డిపాజిట్లపై 4. 60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.91 రోజుల నుంచి 180 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 4. 75 శాతం వడ్డీ అందిస్తుంది.181 రోజుల నుంచి 270 రోజుల డిపాజిట్లపై 5.60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.222 రోజుల కాలపరిమితి కలిగిన ఫిక్స్ డిపాజిట్లపై బ్యాంకు 6. 30 శాతం వడ్డీ రేటు ఇస్తోంది.271 రోజుల నుంచి 332 రోజుల డిపాజిట్లపై బ్యాంకు 6. 00 శాతం వడ్డీ రేటు కల్పిస్తోంది.333 రోజుల టెన్యూర్ కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.334 రోజుల నుంచి ఒక ఏడాది లోపు డిపాజిట్లపై 6. 00 శాతం వడ్డీ అందిస్తుంది.ఒక ఏడాది నుంచి 554 రోజుల వరకు డిపాజిట్లపై బ్యాంకు 7.10 శాతం వడ్డీ అందిస్తోంది. 555 రోజుల కాల పరిమితి కలిగిన డిపాజిట్లపై 7. 50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 556 రోజుల నుంచి రెండు ఏళ్లలోపు డిపాజిట్లపై బ్యాంకు 7. 10 శాతం వడ్డీ కల్పిస్తోంది. 2 ఏళ్ల నుంచి 3

# సహారా గ్రూప్ చీఫ్ మృతి..



సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మంగళవారం రాత్రి కన్నుమూశారు. ఆయన మరణానంతరం ప్రధానంగా సెబీ వద్ద ఉన్న రూ.25 వేల కోట్ల నగదు ఫోకస్‌లోకి వచ్చింది. సహారా గ్రూప్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ సుబ్రతా రాయ్ కన్నుమూశారు. 75 ఏళ్ల ఆయన గుండెపోటు రావడంతో మంగళవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచినట్లు సహారా గ్రూప్ ప్రకటన చేసింది. అయితే, ఇప్పుడు ఓ అంశం తెరపైకి వచ్చింది. అదే సెబీ వద్ద పంపిణీ చేయకుండా ఉన్న రూ.25 వేల కోట్ల నిధులు అంశం వెలుగులోకి వచ్చింది. ఆ డబ్బులు సహారా ఇన్వెస్టర్లకు పంపిణీ చేస్తారా? సుబ్రతా రాయ్ మృతి నేపథ్యంలో ఏం జరగనుంది? అనేది ప్రస్తుతం చర్చకు దారి తీసింది. ఆ వివరాలు ఓసారి పరిశీలించే ప్రయత్నం చేద్దాం. సహారా గ్రూప్ చీఫ్ సుబ్రతా రాయ్ మరణానంతరం క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ఖాతాల ఉన్న పంపిణీ చేయని ఫండ్స్ రూ.25 వేల కోట్లు ప్రస్తుతం ఫోకస్ లోకి వచ్చాయి. ఆయన పోజీ స్కీమ్‌లతో నిబంధనలు అతిక్రమించినట్లు నియంత్రణ, చట్టపరమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 2011లో క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ.. రెండు సహారా గ్రూప్ సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అందులో సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ లిమిటెడ్, సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు ఉన్నాయి. బాండ్ల ద్వారా సుమారు 3 కోట్ల మంది ఇన్వెస్టర్ల ద్వారా సేకరించిన డబ్బులను రిఫండ్ చేయాలని ఆదేశించింది సెబీ. తమ రూల్స్, రెగ్యులేషన్స్‌ను అతిక్రమించినట్లు గుర్తించిన క్రమంలో ఈ ఆదేశాలు జారీ చేసింది సెబీ. దీర్ఘకాలం పాటు ఈ అంశంపై పోరాటం చేశారు సహారా చీఫ్ సుబ్రతా రాయ్. అయితే, సుప్రీం కోర్టులో ఆయనకు ఎదురుదెబ్బ తగిలింది. ఆగస్టు 31, 2012న సెబీ ఆదేశాలను సమర్థిస్తూ సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. సహారాకు చెందిన ఆ రెండు సంస్థలు ఇన్వెస్టర్ల నుంచి వసూలు చేసిన డబ్బులను 15 శాతం వడ్డీ రేటుతో తిరిగి చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే, 95 శాతానికిపైగా ఇన్వెస్టర్లకు నేరుగా రిఫండ్ చేసినట్లు గ్రూప్ వెల్లడించింది. అయినప్పటికీ పెట్టుబడిదారులకు తదుపరి రిఫండ్ కోసం సెబీ వద్ద దాదాపు రూ.24 వేల కోట్లు డిపాజిట్ చేయాల్సిందిగా సుప్రీం కోర్టు తెలిపింది. 11 ఏళ్ల తర్వాత సుమారు రూ.138.07 కోట్లు రీఫండ్ చేసినట్లు సమాచారం. మరోవైపు.. సెబీ ప్రత్యేకంగా తెరిచిన బ్యాంక్ ఖాతాలో రూ.24 వేల కోట్లు జమ చేయగా.. ఇప్పుడు అవి రూ.25 వేల కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. సెబీ వార్షిక నివేదిక ప్రకారం.. మార్చి 31, 2023 నాటికి 19,650 దరఖాస్తులు వచ్చాయి. అందులో 17,526 దరఖాస్తులకు సంబంధించి రూ. 138.07 కోట్లు రిఫండ్ చేసింది. అందులో వడ్డీ రూ.67.98 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. మిగిలిన దరఖాస్తుల కు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో వాటిని తిరస్కరించినట్లు తెలిపింది. ప్రస్తుతం సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మృతి చెందిన క్రమంలో మరోసారి ఆ రూ.25 వేల కోట్లు ఫోకస్‌లోకి వచ్చాయి. ప్రస్తుతం సెబీ ఎలాంటి నిర్ణయం తీసుకోనుందని వేచి చూడాల్సిందే.

# పీఎం కిసాన్ డబ్బులు పడ్డాయ్..

పీఎం కిసాన్ నిధుల్ని ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. నవంబర్ 15న ఝూరడ్ పర్యటనలో ఉన్న ప్రధాని.. 15వ విడత డబ్బుల్ని రైతుల అకౌంట్లలో వేశారు. మొత్తం 8 కోట్ల మందికిపైగా అర్హులైన రైతుల ఖాతాల్లోకి రూ. 18 వేల కోట్లకుపైగా నగదు జమ అయింది. ఈ స్కీం కింద 15వ విడతలో భాగంగా ఒక్కో రైతు అకౌంట్లోకి రూ. 2 వేలు వచ్చి చేరాయి. పీఎం కిసాన్ అధికారిక పోర్టల్ ప్రకారం.. పీఎం కిసాన్ రిజిస్టర్డ్ రైతులు ఇ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి. పీఎం కిసాన్ పోర్టల్‌లో ఈ ఓటీపీ బేస్డ్ ఇకేవైసీ అందుబాటులో ఉంది. బయోమెట్రిక్ బేస్డ్ ఇ-కేవైసీ కోసం అయితే కామన్ సర్వీస్ సెంటర్లను సందర్శించాలి. రైతుల సంక్షేమం కోసం.. పంట సాయం అందించే ఉద్దేశంతో కేంద్రం.. దీనికింద అర్హులైన రైతులకు ఏటా పంటసాయం కింద రూ. 6 వేలు అందిస్తోంది. ప్రతి 4 నెలల కు ఓసారి రూ. 2 వేల చొప్పున ఇస్తోంది. ఈ డబ్బు లు నేరుగా రైతుల అకౌంట్లలో జమవుతాయి. ఇకేవైసీ పూర్తి చేసిన రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బు లు పడతాయని కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. డబ్బులు పడకున్నా.. అసలు బెనిఫిషియరీ లిస్ట్‌లో మీ పేరు ఉందో లేదో కూడా చెక్ చేసుకోవచ్చు. దీని కోసం పీఎం కిసాన్ పోర్టల్‌లో బెనిఫిషియరీ లిస్ట్‌లో మీ రాష్ట్రం, జిల్లా, ఉప జిల్లా , బ్లాక్, విలేజ్ ఎంటర్ చేసి గెట్ రిపోర్ట్‌పై క్లిక్ చేయాలి. అక్కడ మీ పేరు ఉందో లేదో తెలుస్తోంది.

# సెకెనుకి 150 సినిమాలు..



గత రెండు దశాబ్దాల్లో ప్రపంచ అభివృద్ధిలో చైనా తనదైన ముద్ర వేస్తోంది. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అమెరికా వంటి అగ్రరాజ్యాన్ని సైతం అధిగమించి ముందుకెళ్తోంది. తాజాగా, ఇంటర్నెట్ సేవలకు సంబంధించిన మరో సంచలనానికి తెరతీసింది డ్రాగన్. ఏకంగా ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆవిష్కరించి.. ఆశ్చర్యానికి గురిచేసింది. దీని వేగం 1.2 టెరా బైట్స్ కాగా.. ఇప్పటి వరకూ అమెరికాలో ఉన్న 5 జీ వేగం 400 గిగా బైట్లు. సాంకేతిక అభివృద్ధి విషయంలో చైనా మరో సంచలనా నికి తెరతీసింది. ప్రపంచంలోని అత్యంత వేగ వంతమైన ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను చైనా సంస్థ లు సోమవారం ఆవిష్కరించాయి. సెకనుకు 1.2 టెరాబైట్ డేటాను ప్రసారం చేయగల సామర్థ్యం దీని సొంతమని సౌత్ చైనా మార్నిం గ్ పోస్ట్ కథనం పేర్కొంది. ఈ వేగం ప్రస్తుత ప్రధాన ఇంటర్నెట్ మార్గాల కంటే పది రెట్లు ఎక్కువని తెలిపింది.

ఈ ప్రాజెక్ట్‌ను సింఘువా విశ్వవిద్యాలయం, చైనా మొబైల్, హువాయ్ టెక్నాలజీస్, సెర్నెట్ కార్పొరేషన్ సంయుక్తంగా చేపట్టాయి. మొత్తం 3,000 కిలోమీటర్లకు పైగా విస్తరించిన ఈ నెట్‌వర్క్.. బీజింగ్, వుహాన్, గ్వాంగ్జూలను విస్తృతమైన ఆప్టికల్ ఫైబర్ కేబులింగ్ సిస్టమ్ ద్వారా అనుసంధానం చేస్తుంది. సెకనుకు 1.2 టెరాబైట్‌ల (1,200 గిగాబైట్‌లు) డేటాను ప్రసారం చేసే సామర్థ్యా న్ని కలిగి ఉంది. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా ఇంటర్నెట్ నెట్‌వర్క్‌లు సెకనుకు కేవలం 100 గిగాబైట్ల వేగంతో పనిచేస్తాయి. అమెరికా ఇటీవలే సెకనుకు 400 గిగాబైట్ల వేగంతో 5జీ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించింది. ముఖ్యంగా బీజింగ్-వుహాన్-గ్వాంగ్జూ కనెక్షన్ చైనా భవిష్యత్తు ఇంటర్నెట్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగం. దశాబ్దం పాటు కొనసాగిన కార్యాచరణ, జాతీయ చైనా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నెట్‌వర్క్ (సెర్నెట్) కృషికి ఫలితం ఇది. జులైలో యాక్టివ్ చేసిన ఈ ప్రాజెక్టును సోమవారం అధికారికంగా ప్రారంభించారు. నెట్‌వర్క్ అన్ని ఆపరేషనల్ పరీక్షలను విజయవంతంగా పూర్తిచేసి, విశ్వసనీ యంగా పనిచేసినట్టు అధికారులు తెలిపారు. హువాయి టెక్నాలజీస్ వైస్-ప్రెసిడెంట్ వాంగ్ లీ మాట్లాడుతూ.. నెట్‌వర్క్ నిజంగా ఎంత వేగం గా ఉందో అర్థం చేసుకోవడానికి ఇదో ఉదా హరణ అని అన్నారు. 'ఇది కేవలం ఒక సెకను లో 150 హై-డెఫినిషన్ ఫిల్మ్‌లకు సమానమైన డేటాను బదిలీ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది' అని వివరించారు. 'సూపర్‌ఫాస్ట్ లైన్ విజయవంతమైన ఆపరేషన్ మాత్రమే కాదు, చైనాకు ఇంకా వేగవంతమైన ఇంటర్నెట్‌ను నిర్మించడానికి అధునాతన సాంకేతికతను కూడా అందిస్తుంది'అని చైనీస్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్‌కు చెందిన ఎఫ్ఐటీఐ ప్రాజెక్ట్ లీడర్ వు జియాన్‌పింగ్ వ్యాఖ్యానించారు. సింఘువా యూనివర్సిటీకి చెందిన జు మింగ్‌వీ దీనిని సూపర్‌ఫాస్ట్ రైలు ట్రాక్‌తో పోల్చారు. అదే స్థాయిలో డేటాను తీసుకువెళ్లేందుకు 10 సాధారణ ట్రాక్‌ల అవసరాన్ని ఇది భర్తీ చేస్తుందని, ఫలితంగా మరింత ఖర్చుతో కూడుకున్న, నిర్వహించదగిన వ్యవస్థ ఏర్పడుతుందని వివరించారు. దీనికి అవసరమైన సిస్టమ్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అన్నీ దేశీయంగా తయారుచేసినట్టు ఆయన వెల్లడించారు.

# నా బ్లడ్‌తో మా నాన్న వయసు తగ్గిపోయింది



భూమిపై పుట్టిన ప్రతి జీవీ గిట్టక మానదు.. ఎంతటి వాళ్లైనా మరణాన్ని తప్పించుకోలేరు. కానీ, అందుబాటులోకి వచ్చిన ఆధునిక శాస్త్ర సాంకేతిత, వైద్యం ద్వారా వయసురీత్యా శరీరంలో వచ్చే మార్పులను మాత్రం తప్పించుకోవచ్చని చెబుతున్నారు. వయసు పెరుగుతున్నా కొద్దీ తమ శరీరంలో చోటుచేసుకునే మార్పులపై చాలా మంది నిరాశకు గురవుతారు. ఈ నిరుత్సాహాన్ని తగ్గించేందుకు సరికొత్త టెక్నాలజీ పుట్టుకొచ్చింది దీని ద్వారా ఆరోగ్యకరంగా, ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.

అమెరికాకు చెందిన వ్యాపారవేత్త బ్రెయిన్ జాన్సన్ జన్యుపరమైన చికిత్సతో తన వయసు తగ్గించుకోడానికి ఏడాదికి కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ చికిత్స వల్ల తన వయసు మాత్రమే కాకుండా అతడి తండ్రి వయసు కూడా తగ్గిపోయిందని చెప్పాడు. తన రక్తాన్ని ఎక్కించుకున్న తన తండ్రి వయసు 25 ఏళ్లు తగ్గిపోయిందని ట్వీట్ చేశాడు. తన ఒంటి నుంచి తీసిన లీటరు ప్లాస్మాను 71 ఏళ్ల వయసున్న తన తండ్రికి ఎక్కించడంతో ఆయన వయసు 46కు తగ్గిపోయిందని ట్విట్టర్‌లో వెల్లడించాడు. అయితే, ఈ ప్రక్రియలో చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని, ఫలితాల విషయంలో కొన్ని పరిమితులను గుర్తించినట్టు తెలిపారు. 'నా రక్తంలోని లీటరు ప్లాస్మాను స్వీకరించిన తర్వాత మా నాన్న (71 ఏళ్లు) వృద్ధాప్య వేగం 25 సంవత్సరాలకు సమానంగా తగ్గింది.. చికిత్స తీసుకున్నన ఆరు నెలల తర్వాత కూడా అదే స్థాయిలో ఉంది. అంటే ఏమిటి? మనం ఎంత పెద్దవారైతే అంత వేగంగా వృద్ధాప్యం వస్తుంది. నా ప్లాస్మాలో 1 లీటరు తీసుకున్న తర్వాత మా నాన్న 46 ఏళ్ల వయస్సుకు తగ్గిపోయారు.. గతంలో అతను 71 ఏళ్ల వయస్సు వృద్ధాప్యంలో ఉన్నాడు. నేను అతడి రక్తం పంచుకుపుట్టిన వ్యక్తిని' అని ట్వీట్ చేశారు. ఆయన వృద్ధాప్య రేటు తగ్గడానికి కారణం తన నుంచి తీసుకున్న లీటరు కంటే అతడి స్వంత ప్లాస్మాలోని 600 మిల్లీలీటర్లను తొలగించడం వల్ల కావచ్చునని కూడా అభిప్రాయపడ్డారు. కాగా, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వయసు తగ్గించేందుకు తాను తీసుకుంటున్న చికిత్సల గురించి బ్రెయిన్ వెల్లడించిన విషయం తెలిసిందే. చికిత్సలో భాగంగా రోజుకు 111 ఔషధాలను తీసుకుంటూ.. పురోగతిని ట్రాక్ చేయడానికి వివిధ ఆరోగ్య పర్యవేక్షణ పరికరాలను కూడా ఉపయోగిస్తున్నారు. తలపై ఎరుపు కాంతికి, మలం నమూనాలను సేకరించడానికి బేస్ బాల్ టోపీని ధరిస్తారు. అంతేకాదు, రాత్రివేళ అంగస్తంభనలను గమనించేందుకు పురుషాంగానికి చిన్న జెట్ ప్యాక్‌ను అమర్చి నిద్రపోతారు. తన మొత్తం శరీరాన్ని యాంటీ ఏజింగ్ అల్గారిథమ్‌కి మార్చడమే లక్ష్యమని జాన్సన్ చెప్పారు. ప్రస్తుతం ఆయన వయసు 46 ఏళ్లు కాగా.. అవయవాలు 18 ఏళ్ల యువకుడిలా పనిచేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉదయం 5 గంటల కల్లా నిద్రలేచే జాన్సన్.. 11 గంటలకే లంచ్ పూర్తిచేస్తారు. ఉదయం 6 నుంచి 11 గంటల మధ్య 2,250 క్యాలరీల ఆహారం తీసుకుంటారు. రాత్రి 8.30 గంటలకే నిద్రపోతారు. ఈ చికిత్స కోసం ఏకంగా 30 మంది వైద్యులను నియమించుకోవడం గమనార్హం.

# పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంతో ఆయుధాలు అమ్ముకుంటోందా..?

పాకిస్థాన్‌లో ప్రస్తుతం దారుణమైన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోంది. ఒకవైపు రాజకీయంగా అస్థిరత ఏర్పడగా.. మరోవైపు.. ఆర్థిక సంక్షో భంతో తీవ్ర ఇబ్బందుల్లో చిక్కుకుంది. ఈ క్రమంలోనే ఆ దేశం గురించి సంచలన విషయం ఒకటి బయట పడింది. ఆర్థికంగా తీవ్రంగా కూరుకుపోయిన పాక్.. తమ వద్ద ఆయుధాలను బయటి దేశాలకు విక్రయించి.. డబ్బులు సమకూర్చుకుంటోందని కథనాలు వెలువడటం సంచలనంగా ఆర్థిక సంక్షోభం నుంచి బయటికి వచ్చేందుకు తమ వద్ద ఉన్న ఆయుధాలను విక్రయిస్తోందని పాక్ మీడియా పేర్కొనడం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాశంగా మారింది. ప్రస్తుతం రష్యా- ఉక్రెయిన్ మధ్య దాదాపు 2 ఏళ్లుగా సాగుతున్న యుద్ధం నేపథ్యంలో డబ్బులు సంపాదించుకు నేందుకు పాకిస్థాన్ ఉక్రెయిన్‌కు ఆయుధాలను అమ్ముకుంటోందని పేర్కొంది. ఈ ఆయుధా లను విక్రయించడంలో భాగంగా గత సంవత్సరం పాకిస్థాన్.. అమెరికాకు చెందిన 2 ప్రైవేట్ కంపెనీలతో ఆయుధ ఒప్పందాలు చేసుకుందని వెల్లడించింది. ఆ ఒప్పందం ద్వారా 364 మిలియన్ డాలర్లు అంటే మన భారత కరెన్సీలో రూ. 3 వేల కోట్లకు పైగా పాకిస్థాన్ సంపాదించినట్లు తెలుస్తుంది. రష్యాతో ఉక్రెయిన్ చేస్తున్న యుద్ధంలో భాగంగా ఉక్రెయిన్‌కు మందుగుండు సామగ్రిని సరఫరా చేయడం ద్వారా పాకిస్తాన్ ఈ రూ.3 వేల కోట్లను సంపాదించిందని పాక్ మీడియా తెలిపింది. అమెరికన్ ఫెడరల్ ప్రొక్యూర్‌మెంట్ డేటా సిస్టమ్ నుంచి వెల్లడైన ఈ ఒప్పందం వివరాల ప్రకారం.. అమెరికాకు చెందిన గ్లోబల్ మిలిటరీ, నార్త్రోప్ గ్రుమ్మన్ అనే రెండు కంపెనీలకు 155 ఎంఎం షెల్స్‌ను విక్ర యించేందుకు పాకిస్తాన్ ఒప్పందాలు చేసుకు ందని బీబీసీ ఉర్దూ ఒక కథ నాన్ని ప్రసారం చేసింది. అయితే డబ్బును సమకూర్చుకునేందుకు తాము ఆయుధాలను విక్రయించినట్లు వస్తున్న వార్తలు, కథనాలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఉక్రెయిన్‌కు తాము ఎలాంటి మందుగుండు సామాగ్రిని అందించలేదని పాకిస్థాన్ స్పష్టం చేసింది. ఇక ఇదే విషయాన్ని ఇస్లామాబాద్‌లోని పాక్ విదేశాంగ కార్యాలయం కూడా వెల్లడిం చింది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని విక్రయించినట్లు వస్తున్న ఆరోపణ లను కొట్టిపారేసింది. ఈ మేరకు ఉక్రెయిన్, రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధంలో పాకిస్తాన్ రెండు దేశాల మధ్య తటస్థ విధానాన్ని కొనసాగిస్తోందని పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు వారికి ఎలాంటి ఆయుధాలు గానీ.. మందుగుండు సామాగ్రిని కానీ అమ్ముకోలేదని స్పష్టం చేసింది.



అయితే ఈ ఒప్పందాలు జరిగినట్లు చెబుతున్న సమయంలో పాకిస్థాన్‌లో ఇమ్రాన్‌ఖాన్ నేతృత్వంలోని పాకిస్తాన్ డెమోక్రటి క్ మూవ్‌మెంట్ పాలనలో జరిగాయని పేర్కొంది. అయితే గత సంవత్సరం ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ డెమోక్రటిక్ మూవ్‌మెంట్ ప్రభుత్వాన్ని.. పీఎండీ పార్టీ గద్దె దింపిందని తెలిపింది. 2022 ఫిబ్రవరి 24 వ తేదీన ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశించిన సమయంలో అప్పుడు ప్రధానిగా ఉన్న ఇమ్రాన్ ఖాన్ రష్యాలో పర్యటించినట్లు పాక్ తెలిపింది. మరోవైపు.. బీబీసీ ఉర్దూ ఇచ్చిన నివేదిక ప్రకారం.. అమెరికా కేంద్రంగా పనిచేసే గ్లోబల్ మిలిటరీ కంపెనీకి 232 మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో రూ.2 వేల కోట్ల విలువైన కాంట్రాక్టు లభించిందని తెలిపింది. ఇక నార్త్‌రోప్ గ్రుమ్మన్‌తో 131 మిలియన్ డాలర్లు అంటే రూ.వెయ్యి కోట్ల విలువైన మరో ఒప్పందంపై పాక్ సంతకం చేసిందని తెలుస్తోం ది. ఈ ఒప్పందాల గడువు అక్టోబర్ 2023 అంటే గత నెలతో ముగిసింద ని బీబీసీ ఉర్దూ నివేదికలో వెల్లడైంది. నూర్ ఖాన్ ఎయిర్ బేస్ నుంచి ఐదుసార్లు రావల్పిండిలో ల్యాండ్ అయిన బ్రిటిష్ మిలటరీ కార్గో విమానంలో ఆ ఆయుధాలను సరఫరా చేశారని ఈ నివేదికలో ఆరోపణలు ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో పాకిస్థాన్ ఆయుధాల ఎగుమతులు 3 వేల శాతం పెరిగాయని స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ డేటా కూడా ప్రకటించిందని బీబీసీ ఉర్దూ సాక్ష్యాలను కూడా వెల్లడించింది. పాకిస్తాన్ 2021-22లో 13 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.100 కోట్ల విలువైన ఆయుధాలను ఎగుమతి చేయగా.. 2022-23 లో 415 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.3500 కోట్లకు చేరుకున్నాయని పేర్కొంది.

